Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 85 విశాఖపట్నం, 07 జనవరి 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సెయిల్ సీఎండీతో బీజేపీ ఎంపీ జీవీఎల్ సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌గా ప్రసిద్ధి చెందిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) సహాయం కోసం తన నిరంతర ప్రయత్నాలను కొనసాగిస్తూన్న, బిజెపి రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహారావు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అమరేందు ప్రకాష్‌తో సమావేశమయ్యారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్‌తో విలీనం చేసే అవకాశం పై ఇంకా ఆర్ఐఎన్ఎల్ యొక్క ఆర్థిక పనితీరును మెరుగుపరచేందుకు ఉత్పత్తిని పెంచడానికి మూడవ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ఆపరేట్ చేయడానికి సెయిల్ నుండి సహాయం కోరారు.

రెండు వారాల క్రితం, ఆర్ఐఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్ మరియు ఉద్యోగుల సంఘాలు బీజేపీ ఎంపీ జీవీఎల్‌ను కలుసుకుని, ఆర్ఐఎన్ఎల్‌ని సెయిల్‌తో విలీనం చేయాలని లేదా ఆర్ఐఎన్ఎల్ యొక్క మూడవ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ఆపరేట్ చేయడానికి సెయిల్ నుండి సహాయం అందే విధంగా ఆయన ప్రయత్నించాలని అభ్యర్థించడం అందరికీ తెలిసిందే.

ఈ నేపథ్యంలో సెయిల్ సీఎండీతో ఎంపీ జీవీఎల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఈ సమస్యలను కేంద్ర ఉక్కు, బొగ్గు, ఆర్థిక శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కోల్ ఇండియా మొదలైన పిఎస్‌యుల ద్వారా ముడిసరుకు సరఫరా, వర్కింగ్ క్యాపిటల్ అందజేయడం వంటి విషయాలపై చర్యల ద్వారా గత రెండేళ్లుగా స్టీల్ ప్లాంట్ కు సహకరిస్తున్నట్లు తెలియజేశారు.

సెయిల్‌తో విశాఖ స్టీల్ ప్లాంట్ విలీనం రెండు సంస్థలకి గొప్ప విజయం

(మిగతా 2లో)

ఏయూను సందర్శించిన రూసా ప్రాజెక్ట్ డైరెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని రూసా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పోల భాస్కర్ శనివారం సందర్శించారు. ఏయూ రూసా 2.0 పథకం లో భాగంగా నిర్మించిన పలు భవనాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. భవనాల నిర్మాణం, నాణ్యతలను ప్రత్యక్షంగా పరిశీలించి అత్యంత సంతృప్తిని వ్యక్తం చేశారు. ఏయూ సొంతంగా పర్యవేక్షణ జరుపుతూ అత్యంత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలు చేయడాన్ని ఆయన అభినందించారు. ఏయూ జరిపిన నిర్మాణాలు ఇతరులకు ఆదర్శనంగా నిలుస్తాయన్నారు. రూసా నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పలు నిర్మాణాలను తాను ప్రత్యక్షంగా పరిశీలించానని, వీటిలో ఏయూలో చేపట్టిన నిర్మాణాలు అత్యంత నాణ్యతతో ఉన్నాయని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఏయూలోని ఎలిమెంట్ భవనంతో పాటు పలు ఇతర భవనాలను పరిశీలించారు. అనంతరం ఏయూ ఇంచార్జి పీస్ అధ్యాక్ష కె.నమతతో

(మిగతా 2లో)

మరో చరిత్ర సృష్టించిన ఇస్రో.. ఆదిత్య ఎల్-1 సంపూర్ణ విజయం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరోసారి చరిత్ర సృష్టించింది. శనివారం ఇస్రో తన 'ఆదిత్య-ఎల్1' అంతరిక్ష నౌకను భూమికి దాదాపు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్ 1 వద్ద హాలో కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. సూర్యుడిపై అధ్యయనం చేసేందుకు ఆదిత్య ఎల్1 అనే విమానాన్ని గతేడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. ఇస్రో సాధించిన ఈ ఘనతపై ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు.

భూమి, సూర్యుని మధ్య గురుత్వాకర్షణ శక్తి నిష్క్రియంగా మారే ప్రాంతాన్ని లాగ్రాంజ్ పాయింట్ అంటారు. వ్యోమనౌక దాని చుట్టూ ఉన్న హాలో కక్ష్యలో ఉండి, అక్కడి నుంచి సూర్యుడికి సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఇస్రోకు అందిస్తుంది. L1 పాయింట్ భూమి, సూర్యుని మధ్య దూరంలో దాదాపు ఒక శాతం. హాలో కక్ష్యలోని ఉపగ్రహాల నుండి సూర్యుడిని నిరంతరం చూడవచ్చు. అందుకే ఈ కక్ష్యలో ఉండడం వల్ల సూర్యుని కార్యకలాపాలు, అంతరిక్ష వాతావరణంపై దాని ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నిజ సమయంలో సేకరించేందుకు ఆదిత్య L1కి సహాయపడుతుంది. ఆదిత్య ఎల్1 ఇప్పటి వరకు 127 రోజులపాటు 15 లక్షల కి. మీ ప్రయాణం

(మిగతా 2లో)

22న అయోధ్య అక్షింతలు అందరూ వేసుకోండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం అయోధ్య రాముడి అక్షింతలు విశాఖపట్నంలోని 23వ వార్డు, శ్రీ రాముల వారి సన్నిధిలో బిజెపి నాయకురాలు సుహాసిని ఆనంద్ చేతులమీదుగా పంచే కార్యక్రమంలో పాల్గొన్నారు. 22వ తేదీన అక్షింతలు వేసుకుని, దీపాలను వెలిగించి శ్రీ రాముని ఆశీర్వాదం పొందాలని సూచించడం జరిగింది. అయోధ్య బాల రాముని అక్షింతలు ఇంటింటికి పంచడం జరుగుతోంది.

ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్....!

నెల చివరి రోజున బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సంప్రదాయానికి చెక్ పెట్టారు అప్పటి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ. 2017 నుంచి ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టే పద్ధతిని అరుణ్ జైట్లీ తీసుకొచ్చారు. ఇప్పటికీ అదే కొనసాగుతోంది. ఇక అరుణ్ జైట్లీ అనారోగ్య కారణంగా ఆర్థిక శాఖ బాధ్యతలను చేపట్టిన పీయూష్ గోయల్ 2019-20 మధ్యంతర బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు.

బడ్జెట్ ప్రవేశ పెట్టిన రెండవ మహిళగా : 2019లో మోదీ ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి రావడంతో నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.1970-71వ ఆర్థిక సంవత్సరానికి గాను ఇందిరాగాంధీ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన తొలి మహిళగా రికార్డు సృష్టించింది. ఇక ఆ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండవ మహిళా మంత్రిగా నిర్మలా సీతారామన్ నిలిచారు. ఇక అప్పటి వరకు బడ్జెట్ ప్రతులను ఒక సూటకేసులో అప్పటి ఆర్థికశాఖ మంత్రులు సూటకేసులో తీసుకొచ్చేవారు. కానీ రెండవసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన నిర్మలమ్మ ఈ సాంప్రదాయానికి బ్రేక్ వేస్తూ బాహీ ఖాటా రూపంలో తీసుకొచ్చారు. దీనిపై నాలుగు సింహాల జాతీయ గుర్తు ఉంటుంది. బడ్జెట్ ప్రతులను సూటకేసులో

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశ పెడతారు. నిర్మలమ్మ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది వరుసగా 6వ సారి కావడం విశేషం.అయితే లోక్‌సభ ఎన్నికలు ఈ ఏడాది ఉండటంతో దీన్ని ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లేదా మధ్యంతర బడ్జెట్‌గా పిలుస్తారు. నిర్మలా సీతారామన్ తన తొలి బడ్జెట్‌ను 2019లో ప్రవేశపెట్టారు. గతేడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆరవ ఆర్థికశాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ నిలిచారు. అంతకుముందు అరుణ్ జైట్లీ, పి.చిదంబరం,యశ్వంత్ సిన్హా, మన్మోహన్ సింగ్, మొరార్జీ దేశాయ్‌లు ఆర్థికశాఖ మంత్రులుగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

2014లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక, అప్పటి ఆర్థికశాఖ మంత్రిగా ఉన్న దివంగత నేత అరుణ్ జైట్లీ వరుసగా ఐదు సార్లు (2014-15 నుంచి 2018-19) బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. అయితే అప్పటివరకు ఫిబ్రవరి

(మిగతా 2లో)

చింతపల్లిలో శాశ్వత ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తాం

విజయనగరం: కేంద్రం మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలు వారికి ఏవిధంగా చేరుతున్నాయనే అంశాన్ని పరిశీలించే లక్ష్యంతో చేపట్టిన సాగర పరిక్రమలో భాగంగా జిల్లాలోని తీరప్రాంత మత్స్యకార గ్రామమైన పూసపాటిరేగ మండలం చింతపల్లిలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల, సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్‌లు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు స్థానిక మత్స్యకారులతో మమేకమై వారి జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సముద్రతీరంలో చేపలు విక్రయిస్తున్న మహిళలతో మాట్లాడి వాటి విక్రయం ద్వారా ఎంత ఆదాయం వస్తుందనే విషయాన్ని ఆరా తీశారు. సముద్ర తీరంలో మత్స్యకారులతో కలసి ముచ్చటించారు.

మత్స్యకార ప్రతినిధులు, లబ్ధిదారులతో వారు నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతోపాటు కేంద్ర పథకాల వల్ల వారు ఏవిధంగా లబ్ధిపొందుతున్నదీ కేంద్ర మంత్రులు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు బర్రి చిన్నప్పన్న, రాము తదితరులు తమ ప్రాంతానికి ఫ్లోటింగ్ జెట్టీ కాకుండా శాశ్వత స్థాయి జెట్టీ మంజూరు చేయాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి రూపాల స్పందిస్తూ చింతపల్లి

(మిగతా 2లో)

ఆంధ్రా ఒడిషా బార్డర్‌లో భారీగా నాటు సారా బెల్లం ఊటలు ధ్వంసం

7500 లీటర్ల బెల్లపు ఊట, 90 లీటర్ల నాటు సారా ధ్వంసం, నలుగురుపై కేసు నమోదు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ వారి ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ యల్. ఉపేంద్ర ఆధ్వర్యంలో ఆంధ్రా ఒడిషా రాష్ట్ర సరిహద్దుల్లో కొమరాడ మండలం సీసాదవలస, సంకేసు మరియు బట్టిమొగ వలస గ్రామాల సమీపంలో అటవీ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా

(మిగతా 2లో)

ఈనెల 8,9 తేదీలలో ఎస్సై అభ్యర్థులు హాజరు కావాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు వారిచే విశాఖపట్నం రేంజ్ పరిధిలో సివిల్ ఎస్సై (పురుషులు/మహిళాలు), ఏ.పి.ఎస్.పి, ఆర్.ఎస్.ఐ పురుషులు పోస్టులకు తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థులందరూ, ఫిజికల్ మెజర్మెంట్ పరీక్ష మరియు ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు ఈనెల 8,9 తేదీలలో రెండు రోజుల్లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య విశాఖపట్నం రేంజ్ పోలీస్ కార్యాలయానికి అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వచ్చి అటెస్టేషన్ ఫారం నింపి, తదుపరి ఉత్తర్వులు స్వీకరించేందుకు హాజరుకావాలని విశాఖపట్నం రేంజ్ ఐజి ఎస్.హరికృష్ణ ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

'సంక్రాంతి సంబరాలు' ముహూర్తపు రాట

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అధ్యక్షతన ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకు ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 'టీం జీవీఎల్' సభ్యులచే నిర్వహించనున్న భారీ స్థాయి సంక్రాంతి సంబరాలకు శనివారం ఉదయం ముహూర్తపు రాట పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జీవీఎల్ దంపతులచే పండితులు మంత్రోచ్చారణల మధ్య పూజ నిర్వహించి సంక్రాంతి సంబరాలు వైభవోపేతంగా జరగాలని ఆశీర్వదించారు. పూజ అనంతరం జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే నగర ప్రజలు వివిధ గ్రామాలకు వెళ్ళి తెలుగు సాంప్రదాయాలను

(మిగతా 2లో)



ఆంధ్రప్రదేశ్ ను రాజధానిలేని రాష్ట్రంగా చేసిన ఘనత వైసిపిదే

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ రైతు శ్రామిక కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కొన ఊపిరితో వెంటిలేషన్ పై ఉందని ఇక సాగనంపడమేనని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ పై విరుచుకుపడ్డారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని లేని రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ ని నిలిపారని, అలాగే ప్రపంచంలో నౌరు దేశానికి రాజధాని లేదని దాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రాన్ని మూడుముక్కల చేసి రాష్ట్ర పరువు ను తీశారని, ప్రతిసారి ప్రభుత్వ కార్యక్రమాల్లో పేదోడికి పెత్తందారులకు యుద్ధం అని చెప్పుకునే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను చెప్పుకునే ప్రజావేదిక కూల్చివేతలో అరాచక పాలన మొదలు పెట్టారని, 5 రూపాయలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను రద్దుచేసి, ఎందరో నిరుపేద

కార్మికులకు ఉపాధి కల్పించే ఉచిత ఇసుకను ఆపేసి, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుకలు రద్దుచేసి పండగ పూట సంతోషం లేకుండా చేసిన నియంత జగన్ రెడ్డి అని వెంకటరావు అన్నారు. చంద్రబాబు హయాంలో 122 సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబు దేనని, నాలాగా చంద్రబాబు బటన్ నొక్కలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని, తెలుగుదేశం సంక్షేమ పథకాల పేర్లే మార్చి నేనే సంక్షేమ పథకాల ప్రవేశపెట్టానని గొప్పలు చెప్పడం పులకేసు రాజు తీరులా జగన్ రెడ్డి వ్యవహారం ఉందని వెంకటరావు ఎద్దేవా చేశారు.

రానున్న ఎన్నికల్లో ఎలాగా అధికారంలోకి రాలేమని, చేసిన అప్పులు మొత్తం 12 లక్షల కోట్లకు చేరిందని, కాబట్టే వచ్చే ప్రభుత్వం పడ్డీలకు అసలు చెల్లింపులకు పరిమితమై మరి ఇతర పనులు చేపట్టే వీలు లేకుండా అప్పులు చేసి వెళ్లిపోవాలని జగన్ రెడ్డి నిర్ణయించుకునట్టుగా కనపడుతుందని, అలాగే ప్రభుత్వ భూములను ప్రైవేటు భూములను దోచుకున్నదే కాకుండా గతంలో ఏ ప్రభుత్వం చేయలేనటువంటి ప్రభుత్వ భూములను బ్యాంకులకు తాకట్టు పెట్టిన ఘనత జగన్ రెడ్డి కే దక్కుతుందని, రాష్ట్రాన్ని 30 సంవత్సరాల వెనక్కి నెట్టేసారని, నిరుద్యోగ యువతీ యువకులకు నిండా ముంచేసారని జాబు క్యాలెండర్, మెగా డీఎస్సీ పేర్లతో ఎదురు చూసే మోసపోయారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు.

ఇక వైసిపి నీ బంగాళాఖాతంలోకి అన్ని వర్గాలు ప్రజలు కలిసి వేయడానికి ఎదురుచూస్తున్నారని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, రానున్న ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన గ్యారంటీలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, 20 లక్షల ఉద్యోగాలు యువతకు, టీసీలకు రక్షణ కవచం చట్టం, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తామని చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన హామీలను ఘంటాపథంగా అమలు చేస్తారని వెంకటరావు ఆశాభావం వ్యక్తపరిచారు. విలేకరుల సమావేశంలో టీసీ నాయకులు విల్లూరి రమణబాబు కర్రి మల్లేశ్వరరావు మొల్లి రమణ బొబ్బిలి సర్పంగరావు తదితరులు పాల్గొన్నారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

విజయనగరం: 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే ప్రధాని మోడి లక్ష్యమని, కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ శాఖల సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ అన్నారు. భోగాపురం మండలం చెరుకుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలో అన్ని రంగాల్లో మౌలిక వసతులను కల్పించడం, అభివృద్ధి చెందిన భారతగా దేశాన్ని నిలబెట్టడం ప్రధాని మోడి ఆశయమని పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించడమే తమ లక్ష్యమని ప్రధాని జాతికి హామీ ఇచ్చారని అన్నారు. మనకు కావాల్సిన వస్తువులను మనమే పూర్తిగా ఉత్పత్తి చేసుకొని దేశాన్ని స్వయం సంమృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలపై సంపూర్ణ అవగాహన కల్పించి, అర్హులందరికీ శతశాతం వర్తింపజేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ తొమ్మిదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఇందులో భాగంగా ప్రజలకు వివరించడం జరుగుతోందని చెప్పారు. ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా, విశ్వకర్మయోజన, ఉజ్వల్ భారత్, పీఎం కిసాన్, నిక్షయ యోజన తదితర పథకాలను మంత్రి వివరించారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, జిల్లాలో నవంబరు 22 నుంచి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభించామని చెప్పారు. మొత్తం 775 గ్రామాలు గాను ఇప్పటివరకు 475 గ్రామాల్లో ఈ కార్యక్రమం పూర్తి అయ్యిందని తెలిపారు. ఉజ్వల పథకంలో జిల్లాలో సుమారు లక్షమంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ కార్యక్రమం జోరుగు జరుగుతోందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని జెసి పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉప్పాడ సూర్య నారాయణ తదితరులు మాట్లాడారు. ముందుగా గ్రామస్తులచేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాని మోడి సందేశాన్ని వినిపించారు. కేంద్రప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. లబ్ధిదారులతో మమేకం అయ్యారు. తమకు జరిగిన మేలును పలువురు లబ్ధిదారులు మంత్రికి వివరించారు. ప్రాంగణంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, ఎపిజివిబి బ్యాంకు, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, జలజీవన్ మిషన్, మహిళా శిశు సంక్షేమం, సర్వే శాఖ, వైద్యారోగ్యశాఖ, ఆధార్ కేంద్రాలను కేంద్ర మంత్రి తిలకించారు. లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ కార్డులను, ఉజ్వల గ్యాస్ కనక్షన్లు, నిక్షయ భారత్ పథకం కింద పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎం.పి. సూర్య కళ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమాచారం ఇవ్వడానికి గోప్యత ఎందుకు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన ప్రజా ప్రయోజనాల సమాచారాన్ని కూడా గోప్యంగా ఉంచడం తగదని రాష్ట్ర సమాచార కమిషనర్ బలాపురం రాజా జీవీఎంసీ జోన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనంకు ఇస్తున్న ప్రాధాన్యత ఇదేనా? అని నిలదీశారు. సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త కాంత్రీగుల వెంకటరమణ టౌన్ ప్లానింగ్, పరిపాలన, ఇంజనీరింగ్, రెవిన్యూ విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని కోరుతూ 2022 నవంబర్ 1న వేర్వేరుగా ఆర్టీఐ చట్టం ద్వారా 5 దరఖాస్తులను జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయానికి దాఖలు చేశారు. అయితే ఏ ఒక్క దరఖాస్తుకు పూర్తిస్థాయిలో అధికార యంత్రాంగాలు సమాచారం ఇవ్వకపోవడంతో మళ్లీ జోనల్ కార్యాలయానికే వెంకట రమణ మొదటి అప్పీళ్లు చేశారు. అయినా జీవీఎంసీ జోనల్ అధికారులు స్పందించలేదు. దీంతో రాష్ట్ర సమాచార కమిషనను ఆయన ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అయిదు అప్పీళ్లు (నెంబర్లు 8494, 9495, 8496, 8497, 8498/ఎస్ఇసీ-ఐఆర్/2023) వర్చువల్ విధానంలో సమాచార కమిషనర్ బలాపురం రాజా విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి సమాచారం ఇవ్వకుండా తృతీయ పక్షం, వ్యక్తిగతం అంటూ వాదనలు వినిపించడం సమంజసం కాదని, దరఖాస్తుదారు ప్రజా ప్రయోజనాల సమాచారం కోరారని, సమాచారాన్ని ఇవ్వకుండా దాటవేత ధోరణితో వ్యవహరించడం సబబుకాదన్నారు. జోన్ పరిధిలో జీవీఎంసీ షాపులు, లీజుదారులు, ప్రస్తుతం చెల్లిస్తున్న అద్దె, కాలపరిమితి, చిరునామాలు, ప్రస్తుత స్థితిగతులు, అద్దె బకాయిదారుల జాబితా, బకాయిల వసూలుకు తీసుకున్న చర్యలు, జారీ చేసిన నోటీసులు, ఉత్తరప్రత్యుత్తరాలు, ఆశీలు వేలం ఖరారు కాంట్రాక్ట్ ఒప్పంద పత్రాలు, ఆశీలు వేలం గెజిట్ నోటిఫికేషన్, ఏడేటా ఆశీలు వేలం ద్వారా సమకూరిన ఆదాయం, వసూలైన మొత్తాలు, కాంట్రాక్ట్ ఒప్పంద పత్రాలు, జోన్ పరిధిలో ఉన్న ఫంక్షన్ హాల్లు, కళ్యాణ మండపాలు జాబితా, షాపింగ్ మాళ్లు, అసెస్‌మెంట్ నెంబర్లు, విధించిన ఆస్తి పన్ను, పన్ను విధింపునకు దాఖలు చేసిన పత్రాలు, అద్దె బకాయిదారుల జాబితా, ఖాళీ స్థలాలు, భవనాలు మొదలగు సమాచారాన్ని వెంకటరమణ కోరారు. విచారణలో తక్షణం దరఖాస్తుదారుని కోరిన సమాచారాన్ని అందజేయాలని, రికార్డుల తనిఖీకి అనుమతి కల్పించాలని కమిషనర్ రాజా ఆదేశించారు. కాగా విచారణలో జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ సురె వెంకటరమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ డి. యూస్రీలక్ష్మి, రెవిన్యూ ఆఫీసర్ ఎల్.సురేష్, అప్పీలుదారు కాంత్రీగుల వెంకటరమణ పాల్గొన్నారు.

పంచాంగం

ఆదివారం 07-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. ఏకాదశి రా. 09.16
నక్షత్రం : విశాఖ రా. 07.30
వర్జ్యం : రా. 11.35 ల 01.13

బ్లాక్ ఫాస్ట్ పోల్ చుట్టు మొక్కలు నాటాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని ఫ్లాగ్ మాస్ట్ పోల్ చుట్టు మొక్కలు నాటాలని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ఆటవీ శాఖ మరియు నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఆటవీ శాఖ అధికారులు మరియు నేషనల్ హైవే సిబ్బంది వారి సమన్వయంతో సుమారు 1000 మొక్కలను నాటడం,జరుగుతున్న పనులను శనివారం ఆమె పరిశీలించడం జరిగింది. త్వరలో ఈ ప్రాంతంలో సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేస్తామని, జాతీయ భావాలను పెంపొందించే విధంగా ఈ ప్రాంతాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని పార్లమెంట్ సభ్యురాలు తెలిపారు.

భారత్ పర్యటనకు వస్తున్న ఇంగ్లండ్ జట్టు వార్మప్ మ్యాచ్‌లకు ఇండియా-ఏ జట్టు ఇదే!

టీమిండియాతో ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు వస్తోంది. జనవరి 25 నుంచి టీమిండియా-ఇంగ్లండ్ టెస్టు సిరీస్ జరగనుంది. ఈ టెస్టు సమరానికి ముందు ఇంగ్లండ్ జట్టు భారతలో రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ వార్మప్ మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్‌తో ఆడే ఇండియా-ఏ జట్టును బీసీసీఐ నేడు ప్రకటించింది. ఈ జట్టుకు అభిమన్యు ఈశ్వరన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆంధ్రా వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ కేఎస్ భరత్‌కు కూడా ఈ జట్టులో స్థానం లభించింది.

ఇంగ్లండ్ జట్టు కోసం ఈ నెల 12 నుంచి రెండ్రోజుల పాటు తొలి వార్మప్ గేమ్, ఈ నెల 17 నుంచి నాలుగు రోజుల పాటు మరో వార్మప్ గేమ్ నిర్వహించనున్నారు. మొదటి వార్మప్ మ్యాచ్‌కు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం గ్రౌండ్ బి వేదికగా నిలవనుండగా, రెండో మ్యాచ్‌కు నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కానుంది.

ఇండియా-ఏ జట్టు: అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ రంజన్ పాల్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), మానవ్ సుతార్, పులకిత్ నారంగ్, నవదీప్ సైనీ, తుషార్ దేశ్ పాండే, విద్వత్ కావేరప్ప, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), ఆకాశ్ దీప్.

టీమిండియా-ఇంగ్లండ్ టెస్టు సిరీస్ షెడ్యూల్ :

తొలి టెస్టు: జనవరి 25-29 (హైదరాబాద్), **రెండో టెస్టు:** ఫిబ్రవరి 2-6 (విశాఖపట్నం), **మూడో టెస్టు:** ఫిబ్రవరి 15-19 (రాజ్ కోట్), **నాలుగో టెస్టు:** ఫిబ్రవరి 23-27 (రాంచీ), **ఐదో టెస్టు:** మార్చి 7-11 (ధర్మశాల).

(మొదటి పేజీ తరువాయిలు)

సెయిల్ సీఎండీతో జీజేపీ ఎంపీ జీవీఎల్ సమావేశం

వంటివని జీవీఎల్ వ్యాఖ్యానించారు.

19,650 ఎకరాల లాండ్ బ్యాంక్ కలిగి, రెండు పోర్టులు కలిగి ఉండటం ఆర్ఐఎన్ఎల్ యొక్క గొప్ప సౌలభ్యం అని జీవీఎల్ సెయిల్ సీఎండికి తెలియజేశారు.

ప్రస్తుతం, సెయిల్ లాండింగ్ పోర్ట్‌ల నుండి చాలా దూరంలో ఉన్న తన ప్లాంట్‌లకు ముడి పదార్థాలను రవాణా చేస్తుందనీ మరియు దక్షిణ మరియు పశ్చిమ రాష్ట్రాలలోని మార్కెట్‌లకు సుదూర ప్లాంట్ నుండి తుది ఉత్పత్తులను రవాణా చేస్తుందనీ, సెయిల్‌తో ఆర్ఐఎన్ఎల్‌ని విలీనం చేయడం ద్వారా ఈ అదనపు లాజిస్టిక్స్ భారను నివారించవచ్చనీ జీవీఎల్ తెలియజేస్తూ ఈ విలీనం ఆర్ఐఎన్ఎల్‌కి బాగా సహాయం చేస్తుందనీ, మరియు సెయిల్ యొక్క క్యాప్టివ్ ఇనుప ఖనిజం మరియు బొగ్గు గనుల నుండి ముడి పదార్థాలను పొందడం ద్వారా దాని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంలో సహాయపడుతుందనీ అన్నారు.

సెయిల్‌తో ఆర్ఐఎన్ఎల్ యొక్క సంభావ్య విలీన అంశ యిషయంలో సెయిల్ చీఫ్ యొక్క అభిప్రాయాలను ఈ సమావేశంలో జీవీఎల్ అడిగి తెలుసుకున్నారు.

సెయిల్ సీఎండీని కలిసిన అనంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఓ ప్రకటనలో మాట్లాడుతూ, "ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు, కార్మికులు ఆందోళనలు చేసినా తాను తప్ప వైసీపీ, టీడీపీ ఎంపీలు ఎవరూ పట్టించుకోలేదనీ, పార్లమెంటు లోపలగానీ, బయటగానీ అన్ని అంశాలను తానే ప్రస్తావిస్తానని, విశాఖ ఉక్కు ప్రయోజనాలను కాపాడేందుకు నిరంతరం తాను కృషి చేస్తానని కార్మికులకు మరియు ఎగ్జిక్యూటివ్వకు హామీను ఇచ్చారు.

ఏయూ సు సందర్శించిన రూసా ప్రాజెక్ట్ డైరెక్టర్

కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూ చూపిన చొరవ, రూసా నిధులను సద్వినియోగం చేయడం, నాణ్యవంతమైన నిర్మాణాలు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో రూసా బిల్లులకు సంబంధించిన నిధులు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున డాక్టర్ పోల భాస్కర్‌ని వర్సిటీ తరపున పీసీ అచార్య కె.సమత సత్కరించారు. కార్యక్రమంలో ఓఎస్‌డి అచార్య వి.కృష్ణమోహన్, డీన్ అచార్య కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

మరో చరిత్ర సృష్టించిన ఇస్రో ఆదిత్య ఎల్-1 సంపూర్ణ విజయం

చేసింది. సూర్యుడిపై ఏర్పడే సన్ స్పాట్స్, కరోనల్ మాస్ ఎజెక్షన్స్, సౌరజ్వాలల వంటి విషయాలపై అధ్యయనం చేయనుంది. ఇదేళ్ల పాటు సేపలందించనున్న ఉపగ్రహం ద్వారా ఇస్రో ఎన్నో విషయాలను తెలుసుకోనుంది. ఈ రోజు 4.02 గంటలకు కక్ష్యలోకి ఎంట్రీ ఇచ్చిన ఆదిత్యను విజయంతంగా ప్రవేశపెట్టారు శాస్త్రవేత్తలు.

ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్

తీసుకురావడమనే సంప్రదాయం బ్రిటిషర్ల కాలం నుంచి వస్తోంది. ఇది బ్రిటిషు వారు తమ బడ్జెట్ ప్రతులను గ్లాడ్‌స్టోన్ బాక్స్‌లో తీసుకొచ్చేవారు. అక్కడి నుంచి భారత్ ఈ పద్ధతిని పాటిస్తోంది.

నిర్మలమ్మ ఎదుర్కొన్న సవాళ్లు : ఇక నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా పలు సవాళ్లను ఎదుర్కొంది. ఇందులో ప్రధానంగా కరోనా అతిపెద్ద సమస్యగా ఉండటంతో పాటు పెనుసవాలుగా మారింది.ఆ సమయంలో పేదలకు కావాల్సిన నిత్యావసరాలు, ఇతరత్రా అవసరాలను సమకూర్చడంలో నిర్మలమ్మ సక్సెస్ అయ్యారు. అంతేకాదు ఇవన్నీ అమలు చేస్తూనే దేశ ఆర్థిక ప్రగతికి ఎక్కడా నష్టం వాటిల్లకుండా నిర్మలమ్మ తీసుకున్న జాగ్రత్తలు, నిర్ణయాలపై పలువురు ఆర్థిక నిపుణులు ప్రశంసించారు కూడా.

ఇక 2019లో తొలిసారిగా బడ్జెట్ ప్రవేశపెట్టిన సమయంలో భారత్ లక్ష్యం 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అని నిర్మలమ్మ సభలో ప్రకటించారు. డిజిటల్ ఇండియా క్యాంపెయిన్‌ను ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలకు విస్తరిస్తామని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకంతో దేశంలోని ఆరోగ్య వ్యవస్థను గాడిలో పెడతామని కూడా ప్రకటించారు. అంతేకాదు మధ్య చిన్న సూక్ష్మ పరిశ్రమలపై కూడా నిర్మలమ్మ ఫోకస్ పెట్టారు. అదేసమయంలో స్టార్టప్‌లకు ఉతమిస్తూ ప్రకటన చేశారు. డిఫెన్స్, తయారీ సంస్థ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, బ్యాటరీలు, మెడికల్ పరికరాలను మేకిన్ ఇండియా క్యాంపెయిన్‌లో భాగంగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేస్తామనే కీలక ప్రకటన చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా లోక్‌సభలో చేసిన తన తొలి బడ్జెట్ ప్రసంగం 2 గంటల 15 నిమిషాలు సాగింది.

చింతపల్లిలో శాశ్వత ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తాం

మత్స్యకారులకు శాశ్వత జెట్టీని మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక్కడి నుంచి దేశ రాజధాని వెళ్లిన వెంటనే ఇందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేసేలా చర్యలు చేపడతామని చెప్పారు. ఈ ప్రాంతం నుంచి మత్స్యకారులు అధికంగా తమ గుజరాత్ రాష్ట్రానికి ఉపాధి నిమిత్తం వలసలు వస్తున్న విషయం తనకు ఇక్కడికే వచ్చినపుడే తెలిసింది.మత్స్యకారులు ఉపాధి అవసరాల కోసం వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే శాశ్వత జెట్టీ ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో మత్స్యకారుల కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిన ఏకైక ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి మాత్రమేనని చెప్పారు.

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖల సహాయమంత్రి ఎల్.మురుగన్ మాట్లాడుతూ సాగర్ పరిక్రమలో భాగంగా గత ఏడాదిన్నర కాలంలో 7 వేల కిలోమీటర్ల తీరప్రాంతంలో పర్యటించడం జరిగిందని చెప్పారు. మత్స్యకారులకు ఉద్దేశించిన పథకాలు క్షేత్రస్థాయిలో వారికి ఏవిధంగా ఉపయోగపడుతున్నది తెలుసుకోవడమే యూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరప్రాంతాల అభివృద్ధికి, బ్లూ ఎకానమీలో భాగంగా చేపట్టిన ఫిషరీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద అధికంగా లబ్ధిపొందిన రాష్ట్రం ఏపీయేనని కేంద్ర సహాయ మంత్రి చెప్పారు. కేంద్రం ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన కింద రూ.20 వేల కోట్లతో మత్స్యకారుల కోసం పలు పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. మత్స్యకారుల చేపట వేటకోసం డీప్ సీ ఫిషింగ్ బోట్లను కేంద్రం అధిక సబ్సిడీలతో అందిస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి ఒక్క మత్స్యకారుడి వద్ద కిసాన్ క్రెడిట్‌కార్డు పుండాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జిల్లాలో మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన పి.ఎం.మత్స్యసంపద యోజన తదితర పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లాలో మత్స్యకారులకు 271 కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చామన్నారు. జిల్లాలో రూ.24 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అది ప్రస్తుతం టెండరు దశలో పుందన్నారు. మత్స్యకారుల ఆదాయం పెంపొందించేందుకు జిల్లాలోని తిప్పలవలసలో 179 మంది మత్స్యకారులతో పైడిశల్లమ్మ మత్స్యకార ఉత్పత్తి సంఘం ఏర్పాటు చేశామన్నారు.

స్థానిక ఎమ్మెల్యే బద్దుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ మత్స్యకారులు పక్కా ఇళ్లు నిర్మించుకొనేందుకు ఒక పథకం ప్రారంభిస్తే బాగుంటుందని సూచించారు. మత్స్యకారుల క్షేమ సమాచారాలు తెలుసుకొనేందుకు, పథకాల అమలు పరిశీలించేందుకు మారుమూల గ్రామాల్లో పర్యటించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

మత్స్య పరిశ్రమ రంగంలో, వారి సంక్షేమంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడి కే దక్కుతుందని రాజ్యసభ ఎం.పి. జివిఎల్ నరసింహారావు అన్నారు. వైశాఖలో ఇటీవల బోట్లు దగ్గమైన సమాచారాన్ని తెలియజేసిన వెంటనే కేంద్ర మంత్రి స్పందించి జిల్లా యంత్రాంగానికి సూచనలు చేశారని పేర్కొన్నారు. ఇక్కడి నుంచి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు ముఖ్యంగా గుజరాత్‌కు వలస వెళ్తుంటారని, దీనిని నివారించేందుకు శాశ్వత పరిష్కారం చూపాల్సి వుందని పేర్కొన్నారు.

కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూ ప్రసాద్, మత్స్యశాఖ డిడి నిర్మలా కుమారి, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, పశుసంవర్ధక శాఖ జె.డి. వైశ్యేశ్వరరావు, డిడి రమణ, తహశీల్దార్ భాస్కరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు సడికుదిటి ఈశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షులు బి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా ఒడిషా బార్డర్‌లో భారీగా నాటు సారా వెల్లం ఊటలు ధ్వంసం

అక్రమంగా నాటు సారా తయారీ చేస్తున్నారన్న సమచారం మేరకు ఆకస్మికంగా దాడులు చేసి 7500 లీటర్ల నాటు సారా తయారు చేసే బెల్లపు ఊట,90 లీటర్ల నాటు సారా వంట పాత్రలు ధ్వంసం చేసి కొమరాడ మండలం సీసాడ వలస మరియు బట్టిమొగవలస గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలపడమైనది.ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎసైజ వి వి రమణ, సిబ్బంది శ్రీనివాస్, సత్యన్నారాయణ సూర్యనారాయణ పాల్గొన్నారు.

'సంక్రాంతి సంబరాలు' ముహూర్తపు రాట

ఏర్పించి, వేడుకలలో పాల్గొని సంక్రాంతి పిండి వంటలు భుజబలించేందుకు ఆసక్తి చూపిస్తారని, అటువంటి అవకాశం నగరం నడిబొడ్డున నగర ప్రజలందరికీ లభించచేయాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, త్వరలోనే కార్యక్రమ వివరాలు పూర్తిగా తెలియజేస్తామని, నగర ప్రజలందరూ తృప్తిగా ఆనందించేలా ఈ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 07-01-2024

అంతా మన మంచికే!

ప్రకృతిలో ఎన్నో అందమైన దృశ్యాలు. ఎగురుతున్న సీతాకోకచిలుకలను చూస్తే ఎంతో మనోహరంగా ఉంటుంది. దాని వెనక ఒక గొంగళిపురుగు దశ ఉందని అసలు స్ఫురించదు. పరిణామక్రమంలో అన్ని అలా జరిగిపోతుంటాయి. ప్రకృతి మన కోసం ఎన్నో అందమైన, అద్భుతమైన ప్రయోజనకరమైన ఏర్పాట్లు చేసింది. అంతా మన మంచికే! పుట్టుక మన మంచికే. బతుకు మన మంచికే.

ఒక యోగి అంటాడు- నేనెక్కడా నష్టపోలేదు. రాయినుంచి చెట్టుగా మారాను. చెట్టునుంచి జంతువుగా మారాను. జంతువు నుంచి మనిషిగా మారాను అని. ప్రకృతిలో మనిషి ఒక భాగం. శరీరంలో మార్పులతోపాటు మనసులో ఆలోచనలు మారాలి. అభిప్రాయాలు మారాలి. అనుభూతి మారాలి. మనిషి మారాలి. భావంలో మార్పే జ్ఞానం. కాయ పండవుతుంది. పండు వేరేగా ఎక్కడినుంచో రాదు. కాయ ఉన్నచోటే పండుగా మారుతుంది.

లంకకు ఆంజనేయస్వామి చేసిన ప్రయాణమంతా శ్రీరాముడు తోడుగా ఉన్నాడు. హనుమ మనసుకి ఒక గొప్ప భావం తోడుగా పెట్టుకున్నాడు. 'ఏం జరిగినా అది అంతా మన మంచికే అని. ఆ భావం అభ్యాసంలో ఉండాలి. లేకపోతే మనిషి కాదు, దేవుడైనా ఇబ్బందులు పడాల్సిందే.

పాండవులు భారమంతా శ్రీకృష్ణుడి మీద వేశారు. నిత్యం ప్రార్థన చేశారు. అరణ్యవాసంలో, అజ్ఞాతవాసంలో ప్రతిక్షణం పరమాత్మను తమ సహచరుడిగా, స్నేహితుడిగా, బంధువుగా భావించి సహాయం పొందారు. వాళ్లకు అంతా మంచే జరిగింది. విజయం వరించింది.ఆదిత్యయోగీ.

అంతా మన మంచికే అనే భావాన్ని గట్టిగా నమ్మడంతోనే దైవం మీద నమ్మకం పెరుగుతుంది. ప్రతి సంఘటనలో, అనుభవంలో ఎదురయ్యే ప్రతికూలతలు తగ్గి, సానుకూల దృక్పథం పెరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. బీజాక్షరాలతో కూడుకున్న మంత్రాలకు సమానంగా 'అంతా మన మంచికే' అన్న భావన వృద్ధి చేసుకుంటే ఫలం లభిస్తుంది. శాస్త్రజ్ఞుల సూత్రాలాగే, జీవన సూత్రాలు కూడా గొప్పనే గొప్ప భావాలతో అవి ముడిపడి ఉంటాయి. బతుకు మారడానికి అవి మెట్లులాగా ఉపయోగపడతాయి. వాటిని ఆచరించాలి.

'మీరు భగవంతుడిని చూశారా? అని అడిగాడు ఆ యువకుడు. 'నిన్ను చూస్తున్నట్లు చూశాను' అన్నాడు ఆ గురువు. ఆ మాటలు విని పరమానంద భరితుడయ్యాడు. మొగ్గలాంటి అతడి జ్ఞానం వికసించి పుష్పమైంది. ఏకాగ్రే నగరంలో మాట్లాడాడు. అమెరికా ఆశ్చర్యపోయింది. అతడి వాగ్మాటికి, అధ్యాత్మికతకు, దేశభక్తికి, అతడే స్వామి వివేకానందుడు. ఆయన ద్వారా లోకానికి జరిగిన మంచి అందరికీ మంచే. అతడి పుట్టుక భారతదేశానికే మంచి.

మన మనసులోకి గొప్ప భావాలు పుంఖానుపుంఖంగా రావాలి. అన్ని వైపుల నుంచి గొప్పవి, దివ్యమైన భావాలు మనసులోకి రావాలని ఋగ్వేదం ప్రతిపాదిస్తోంది.

అందరిలో మంచి ఉంది. చెవులు చిల్లులుపడే శబ్దం కూడా ఓంకార తరంగాల్లోనే ఉంటుంది. ఏ భావాలకు ఆ భావాలు వాటి స్థానంలో అవి గొప్పవే మనం వాటి గొప్పతనాన్ని తెలుసుకునే అభ్యాసం చెయ్యాలి.

విశ్వ ప్రయోజనం నెరవేర్చడానికి మంచి మనిషిగా గొప్ప భావాలతో తలమునకలు కావాలి.

దివ్యత్వానికి మంచి భావమే చక్కటి దారి అని తెలుసుకోవాలి.

విద్యాభివృద్ధే జగనన్న ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యకు జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని విశాఖ ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మూడవ జోన్ 26వ వార్డు పరిధిలోని ఎస్డివోస్ కాలనీ జీవీఎంసీ ప్రైమరీ స్కూల్లో సుమారు 2 కోట్ల 17 లక్షల వ్యయంతో పాఠశాల అభివృద్ధి పనులకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు, ఎమ్.ఎల్.సి వరుదు కళ్యాణితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు మొదట ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి స్కూల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులలో భాగంగా సిటీస్ ప్రాజెక్ట్ కింద పాఠశాలల అభివృద్ధికి సుమారు 2 కోట్ల 17 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదులు, ఆట స్థలం పునరుద్ధరణ, అదనపు మరుగుదొడ్లు, ఆట వస్తువుల ఏర్పాటు, నూతన ఫర్నిచర్, బెంచీలు, పాఠశాల మరమత్తు పనులు, పెయింటింగ్ మొదలైన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు.

అనంతరం నగరం మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల ఉన్నతికి ఎంతో కృషి చేస్తున్నారని అమ్మఒడి, విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, బూట్లు తో పాటు బ్యాటులు ఇవ్వడమే కాకుండా స్కూల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

తదుపరి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, ప్రతి స్కూలును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని ప్రతి విద్యార్థి ఉన్నత చదువు చదివేందుకు ముఖ్యమంత్రి వారి విద్యాభివృద్ధికి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విశాఖ నగరంలో అనేక స్కూళ్లకు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సి.పి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్‌రావు, వార్డు కార్పొరేటర్ మొక్క త్రావణి, కార్పొరేటర్లు శశికళ, సాడి పద్మారెడ్డి, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, డీఈవో చంద్రకళ, జివిఎంసి డిఈఓ శ్రీనివాస్, కార్యనిర్వాహక ఇంజినీర్ సుధాకర్, సిఈఓ లలిత, తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ టి ఎస్ రోడ్డు పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి పరిధిలో గల జ్ఞానాపురం నుండి పెందుర్తి వరకు బి.ఆర్.టి.ఎస్ రోడ్డు మరమ్మత్తులను, పెయింటింగు పనులను వెంటనే పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఇదు, ఎనిమిది జోనల్లోని బి.ఆర్.టి.ఎస్ రోడ్డును అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ 5వ జోన్ పరిధిలోని జ్ఞానాపురం నుండి ఎన్ఏడి వరకు బిఆర్టిఎస్ రోడ్డును పరిశీలించి సెంటర్ కారిడర్ వర్క్సు, సర్వీస్ రోడ్డు, ఫుట్ పాత్ మరమ్మతులు, పాట్ హెల్స్ పనులను, సెంటర్ మీడియన్ గ్రిల్స్ నకు, ఫుట్ పాత్ పెయింటింగ్ పనులు వెంటనే చేపట్టి, 10 రోజుల లోగా పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీరు చెణుగోపాల్‌ను, సర్వీసు రోడ్డు నందు ఫుట్‌పాత్‌ల పై ఆక్రమణలను వెంటనే తొలగించాలని జోనల్ కమిషను కృష్ణయ్య ఆదేశించారు.

తదుపరి 8వ జోన్ పరిధిలోని ఎన్ఏడి నుండి పెందుర్తి బిఆర్టిఎస్ రోడ్డును పరిశీలించి సెంటర్ మీడియన్ గ్రిల్స్, డివైడర్స్, ఫుట్‌పాత్‌లకు మరమ్మత్తులు చేపట్టి ఆకర్షణమైన పెయింటింగ్ వేయాలని, అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జికి కూడా పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, అలాగే జ్ఞానాపురం నుండి పెందుర్తి వరకు సర్వీస్ రోడ్డులో తారు రోడ్డు వేసేందుకు అంచనాలు తయారు చేయాలని పర్యవేక్షక ఇంజనీరు రామ్మోహన్‌రావును ఆదేశించారు. జ్ఞానాపురం నుండి పెందుర్తి వరకు ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను, అనధికారిక హోర్డింగులను, ఫుట్‌పాత్‌లపై అనవసరమైన పోల్స్‌ను వెంటనే తొలగించాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును ఆదేశించారు.

ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా 6080 మంది లబ్ధిదారులకు సొంత ఇళ్ళే అందజేత

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గుంటూరులో అడవి తక్కెళ్ళపాడు వెంగలాయపాలెంలో గౌరవ మునిసిపల్ శాఖా మంత్రివర్యులు అదిమూలపు సురేష్, శాసన సభ్యులు మేకతోటి సుచరిత, జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా గుంటూరు జిల్లాలో అడవితక్కెళ్ళ పాడు 4192 గృహాలు మరియు వెంగలాయ పాలెంలో1888 గృహాలు మొత్తంగా కలిసి 6080 గృహ ప్రవేశాలు ప్రారంభోత్సవం ఏర్పాట్లు పరిశీలనపై టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్ ముందస్తు పర్యటన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా 6080 గృహాలను లబ్ధిదారులు అందించి గృహ ప్రవేశాలు జరపాలనే దిశగా గుంటూరు జిల్లా అడవి తక్కెళ్ళపాడు మరియు వెంగలాయ పాలెంలో ఏ.పి.టిడ్కో గృహ సముదాయాలలో ప్రారంభోత్సవంకు జరుగుతున్న ఏర్పాట్లను, నిర్మాణ పనుల పూర్తి, లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటుగా ఇంటి తాళాల అందజేత మొదలగు వాటిపై ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారిని సమన్వయ పరుస్తూ జరుగుతున్నటువంటి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో చీఫ్ ఇంజనీర్ గోపాల కృష్ణ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ చన కోటేశ్వరరావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సేతు బాబు, వారి సహచర సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, సి.ఎల్.టి.సి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ఎస్మా సరికాదు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతి 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించటం సరికాదని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు అన్నారు. అంగన్వాడీల డిమాండ్లు ఏవైతే న్యాయపరంగా ఉన్నాయో వాటిని పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, గౌరవ స్థానం తీర్పు అమలు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చటం తదితర న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మె చేసిన అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం ఏచ్చుకోపై బ్రహ్మాస్త్రం వేయడమేనని అన్నారు. ఇది ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. అంగన్వాడీలతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యవసరాల ధరలకు, వారికి ఇస్తున్న జీతానికి పొంతన లేదన్నారు. ఆకలి మంటలతో ఉడిగం చేస్తున్న అంగన్వాడీలకు న్యాయం చేయాలని కోరారు. చర్చలతో సమస్య పరిష్కరించాలి తప్ప ఇలా ఏచ్చుకోపై ఎస్మా బ్రహ్మాస్త్రం వేయటం సరికాదన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు, మేధావులు, పాలకులు, అధికారులు పునరాలోచించాలన్నారు.

పార్వతీపురంలో సీడబ్ల్యూసీ వైయస్ఆర్ పింఛను కానుక కార్యక్రమం - వేలాదిగా తరలి వచ్చిన లబ్ధిదారులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గ మండలం పరిధిలో నేడు వైయస్సార్ పెన్షన్ కానుక ప్రారంభోత్సవ కార్యక్రమం వెంకంపేట పంచాయతీ పరిధిలో భారీ బహిరంగ సభ ద్వారా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు విచ్చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక మరియు మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండ విడతల వారీగా మూడు వేల రూపాయల వరకు పెన్షన్ పెంచి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కొంతమంది లబ్ధిదారులు మాట్లాడుతూ మా బతుకుల్లో వెలుగులు నింపిందని, మాకు ఒక కుటుంబ సభ్యుడిల, మా పెద్ద కొడుకుల, మా అన్నల మమ్మల్ని పెన్షన్ సాకుతూ మా మంచి చెడులను చూస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మేము జీవితాంతం రుణపడి ఉంటామని మళ్లీ ఆయన్ని 2024 సాధారణ ఎన్నికల్లో గెలిపించుకు తీరుతామని వారంతా సభ వేదిక తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏవైతే వైయస్ జగన్ నాడు ప్రజాసంకల్ప యాత్రలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ అధికారంలోకి రాగానే 2250 పింఛను పెంచి ప్రతి ఏడాది 250 రూపాయలు లెక్కన పెంచుకుంటూ పోతూ సరిగ్గా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే ఆఖనత దక్కుతుందని, దేశంలో ఎక్కడ ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన సీఎం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ పెంచిన పెంపుతో రాష్ట్ర ప్రజల ఆత్మ అభిమానాన్ని మరింత పెంపొందించి వారి కాళ్లపై వాలు నిలిచిలా, వారి శేష జీవితం సాఫీగా సాగిపోయేలా చేసిన ఘనత సీఎంకి దక్కుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో 2019 ముందు కేవలం 39 లక్షల పింఛన్లు మాత్రమే ఉంటే నేడు మరో 29 లక్షల పింఛన్లు అదనంగా మంజూరు చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా పెంచిన అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదని తెలిపారు.కేవలం మన పార్వతీపురం మండలం పరిధిలో పదివేల పైచిలుకు పింఛన్లు అందజేయడం జరుగుతుందని ఈ జనవరి నెలలోనే సుమారుగా 200 కొత్త పెన్షన్ విడులతో పాటు పాత పెన్షన్లు 3000 రూపాయలు పెంచుతూ రాష్ట్ర ప్రజలపై తనకు ఉన్న విశ్వాసనీయతను గౌరవ సీఎం జగన్ గారు చాటుకున్నారని అదే విధంగా రాష్ట్ర ప్రజానీకం అందరూ కూడా మళ్లీ ఆయన్ని ముఖ్యమంత్రిగా గెలిపించు కునేందుకు సిద్ధంగా ఉన్నారని అందుకు సాక్ష్యం ఈనాడు ఈ సభా వేదిక వద్దకు విచ్చేసిన వేలాదిమంది లబ్ధిదారుల రాకే అందుకు నిదర్శనని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గారు మరియు ప్రజాప్రతినిధులు చేతుల మీదగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం జరిగినది. తదుపరి లబ్ధిదారులందరూ కలిసి సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తన కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు సీఎం జగన్ గారికి రుణపడి ఉంటామని తెలుపుతూ జై జగన్ జై జోగారావు అని పెద్ద యెత్తున నినాదాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జడ్పిటిసి సభ్యులు బలగ రావతమ్మ, ఎంపీపీ మజ్జి శోభ రాణి, ఏఎంసీ చైర్మన్ మరడాన భాగ్యశ్రీ, వైస్ ఎంపీపీలు బంకూరు రమకుమార్, సిద్ధ జగన్నాథ రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భీమనవరపు కృష్ణమూర్తి, జనరల్ సెక్రెటరీ వెంపలి గురురాజు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, మండల ఎంపీడీవో, ఈఓపీఆర్డి, వైసీపీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు, పింఛను లబ్ధిదారులు, సచివాలయం కార్యదర్శులు, ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతిభే కొలమానం-అవధులు లేని ఉత్సాహం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతిభే కొలమానం-అవధులు లేని ఉత్సాహం అంటూ ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా జరుగుతోంది 37వ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ (యూనిఫెస్ట్) 2023-24. రెండవ రోజున యువ భేరి కార్యక్రమంలో భాగంగా ఉదయం శాస్త్రీయ నృత్యాలు, స్పాట్ పెయింటింగ్, శాస్త్రీయ వాయిద్యం, క్విజ్, మిమిక్రీ పోటీలను ఉదయం నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి రూపకాలు, శాస్త్రీయ గాత్రం, స్పాట్ ఫోటోగ్రఫీ పోటీలను ఏయూ కన్వెన్షన్ సెంటర్, సాగరజ్ఞ ఆడిటోరియం, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ వేదికల్లో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరి నుంచి 23 విశ్వవిద్యాలయాకు చెందిన 800 మంది విద్యార్థులు ఈ యూత్ ఫెస్టివల్‌లో భాగమవుతున్నారు. ఆరు విభాగాలలో 28 అంశాలలో పోటీలు జరుగుతున్నాయి. దేశం నలుమూలల నుంచి నివుణులైన 19మంది న్యాయ నిర్ణేతలను ప్రత్యేకంగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఎంపికచేసి విజేతలను ఎంపిక చేసే ప్రక్రియను అప్పగించింది జాతీయ స్థాయిలో పేరుగాంచిన న్యాయ నిర్ణేతలు విద్యార్థుల ప్రతిభను ప్రత్యక్షంగా వీక్షించి విజేతలను ఎంపిక చేస్తున్నారు..ది అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ(ఏఐయూ) కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, ఏయూ సమన్వయంతో నిర్వహిస్తోంది.

సాంస్కృతిక పోటీలను ఏఐయూ అబ్జర్వర్ డాక్టర్ మనిష్ జంగ్ర పర్యవేక్షిస్తున్నారు. శనివారం జరిగిన పోటీలను కల్చర్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.విజయ మోహన్, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య పి.సునీత, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, వై.రాజేంద్ర ప్రసాద్, డీన్‌లు ఆచార్య టి.పాలోన్ రాజు, ఆచార్య ఏ.పల్లవి, ఆచార్య కె.జనవయ్య, ఆచార్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని వీక్షించారు. కార్యక్రమాన్ని ఎంతో సమన్వయంతో సమర్ధవంతంగా అధికారులు నిర్వహిస్తున్నారు.

జగన్ ప్రతిష్ఠ దెబ్బతినేలా విమర్శలు చేస్తున్నారు: ఆళ్ల నాని



టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి ఆళ్ల నాని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు హయాంలో మొత్తం దోపిడీనే అని ఆరోపించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఇచ్చిన ప్రతి హామీని జగన్ నెరవేర్చారని చెప్పారు. కానీ, జగన్ వ్యక్తిగత ప్రతిష్ఠను దిగజార్చేలా టీడీపీ, జనసేన నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో వైఎస్సార్ పెన్షన్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

జగన్ సీఎం అయిన తర్వాత చాటపర్రులో రూ. 58 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. టీడీపీ, జనసేన కుట్రలను ప్రజలు గమనించాలని, అందరూ జగన్‌కు అండగా నిలవాలని కోరారు. గత ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వానికి మధ్య తేడా గమనించాలని సూచించారు.

పీరిశ్రమేలో మొట్టమొదటి 100% పేపర్ ఆధారిత ప్యాకేజింగ్‌ను ఆవిష్కరించిన ఐటిసి సన్‌ఫీస్ట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఐటిసి సన్‌ఫీస్ట్ ఫార్ములైట్ అనేది ఐటిసి పుడ్స్ నుండి ఆరోగ్యకరమైన బిస్కెట్‌ల శ్రేణి, 100% వెలుపలి పేపర్ బ్యాగ్ ప్యాకేజింగ్‌లో, తను కొత్తగా అందిస్తున్న సన్‌ఫీస్ట్ ఫార్ములైట్ డైజెస్టివ్ బిస్కెట్ ప్యామిలీ ప్యాకేను విడుదల చేసింది. ప్యాకేజింగ్ విధానంలో పరిశ్రమలోనే మొదటి ఆవిష్కరణగా, ఈ చర్య బిస్కెట్ విభాగంలో బ్రాండ్‌ను ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచేలా చేసింది.

సన్‌ఫీస్ట్ ఫార్ములైట్ పరిశ్రమలో 100% వెలుపలి పేపర్ ప్యాకేజింగ్‌ను స్వీకరించిన మొదటి బ్రాండ్‌గా నిలిచింది. డిజైన్ అంశాల అంశాలను అన్నిటినీ ఎంతో జాగ్రత్తగా ఏర్పాటు చేశారు, పేపర్ ప్యాకేజింగ్ అనేది వినియోగదారు స్నేహపూర్వకంగా, చూపులకు ఆకర్షణీయంగా మరియు సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ సరికొత్త ఆవిష్కరణ ప్లాస్టిక్‌ను తగ్గించడం, అలాగే వినియోగదారులను తమ రోజువారీ కొనుగోళ్లలో స్థిరమైన ఎంపికలు చేసేలా ప్రోత్సహించడం కోసం, బ్రాండ్ చేసే ప్రయత్నానికి అనుగుణంగా ఉంటుంది.

ప్రస్తుతం వినియోగదారులు తమ కొనుగోలు నిర్ణయాలలో ఆరోగ్యం ఇంకా పోషకాహారానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు, అలాగే బ్రాండ్‌ల విషయంలోనూ పర్యావరణ బాధ్యత కలిగినవాటిని ఎక్కువగా కోరుకున్నారు. సన్‌ఫీస్ట్ ఫార్ములైట్ ఈ అవసరాన్ని అంగీకరిస్తుంది, అలాగే కొత్త ప్యాకేజింగ్ కంపెనీ విలువైన ప్రాధాన్యతలను అందిస్తుంది.

ఈ కొత్త చొరవ గురించి వ్యాఖ్యానిస్తూ, ఐటిసి పుడ్స్ డివిజన్ బిస్కెట్స్, కేక్స్, క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ, "మేము చురుకైన, వినియోగదారులను దృష్టిలో ఉంచుకోవడం, వినూత్నంగా ఉండడం మాత్రమే కాకుండా, ఉద్దేశిత ప్రయోజనంతో కూడా ఉండాలని విశ్వసిస్తున్నాము. 100% కాగితంతో తయారు చేయబడిన మొట్టమొదటి వెలుపలి బ్యాగ్‌ని ప్రారంభించడం అనేది సుస్థిరమైన ప్యాకేజింగ్‌ను ప్రోత్సహించడానికి బ్రాండ్ నిబద్ధతలో ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పాలి.

ప్రపంచవ్యాప్తంగా 100 ఏళ్లు పైబడిన వారు ప్రతిరోజూ ఈ 5 ఆహారాలను తింటారు

ఆహారం అనేది ప్రతిదానిలో చాలా ముఖ్యమైన భాగం, ఎందుకంటే మనం తినే ఆహారం మన వ్యాధి, ప్రమాదం, బరువు మరియు మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తుంది. సుదీర్ఘమైన మరియు వ్యాధి-రహిత జీవితాన్ని గడపడానికి వచ్చినప్పుడు, ఆహారం మళ్లీ బలపంతపు పాత్రను పోషిస్తుంది.

ప్రపంచంలోని జపాన్, గ్రీస్, సార్డినియా, ఇటలీ, ఒకినావా, నికోయా, కోస్టా రికా మరియు ఇకారియా వంటి కొన్ని దేశాలు బ్లూ జోన్‌లుగా పిలువబడతాయి, ఇవి ఎక్కువ కాలం జీవించే ప్రజలు కలిగి ఉంటాయి.

కానీ దీర్ఘాయువుకు కారణమైన కారకాల విషయానికి వస్తే, చాలా మంది నిపుణులు ఆహారం ప్రధాన కారణమని అంగీకరిస్తున్నారు.

పండ్లు మరియు కూరగాయలను పెంచండి

పండ్లు మరియు కూరగాయలు మొక్కల ఆధారిత ఆహారంలో ముఖ్యమైన భాగాలు. మరియు ప్రపంచంలో ఎక్కువ కాలం జీవించే జనాభా పండ్లు మరియు కూరగాయల గరిష్ట వినియోగాన్ని నిర్ధారిస్తుంది.

వారు తరచుగా రోజుకు ఐదు నుండి 10 సేర్వింగ్స్ పండ్లు మరియు కూరగాయలను లక్ష్యంగా చేసుకుంటారు, ఇవి విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ మరియు ఫోలేట్ యొక్క మూలాలు. ఈ భాగాలు మొత్తం గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి, అదే సమయంలో గట్ ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి.

రోజూ ఒక కప్పు బీన్స్

బీన్స్‌లో ప్రోటీన్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. పింటో బీన్స్, బ్లాక్ బీన్స్, కాయధాన్యాలు మరియు గార్బన్జో బీన్స్ ఫోలేట్, ప్రోటీన్లు మరియు యాంటీఆక్సిడెంట్ల యొక్క అద్భుతమైన మూలాలు, ఇవి కొవ్వు కాలేయాన్ని నివారిస్తాయి, గుండెకు ప్రయోజనం చేకూరుస్తాయి మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

రోజూ నట్స్ తినండి

చక్కెర లేదా నూనె లేదా ఉప్పులో వేయించని ప్రతి రోజు కొన్ని గింజలు బరువు నిర్వహణకు, గుండె ఆరోగ్యానికి మరియు మధుమేహానికి కూడా గొప్పవి. గింజలు ఆరోగ్యకరమైన కొవ్వులు, మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజాలు మరియు ఫైబర్ యొక్క అద్భుతమైన మూలాలు, గుండె జబ్బులు మరియు మధుమేహం ప్రమాదంతో పోరాడే పోషకాలు.

ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండటం

మఫిన్లు, చిప్స్, కుకీలు మరియు ప్రాసెస్ చేసిన మాంసాలు వంటి ప్రాసెస్ చేయబడిన ఆహారాలు నోటికి రుచిగా కన్నా ట్రేలో పరిగణించబడతాయి. అయినప్పటికీ, అవి ఖాళీ కేలరీలతో నిండి ఉంటాయి మరియు వెన్న, చక్కెర, నూనె మరియు శుద్ధి చేసిన పిండి వంటి పదార్థాల నుండి తయారు చేయబడతాయి మరియు మీరు వాటిని ఎంత తిన్నా, వాటిలో పోషకాలు లేవు.

మీ ఆహారంలో ఆరోగ్యకరమైన నూనెలను చేర్చండి

ఆలివ్ ఆయిల్ మరియు మస్టర్డ్ ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన నూనెలో మోనోఅన్‌సాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి గుండె మరియు బరువు నియంత్రణకు మంచి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, అల్జీమర్స్ వ్యాధులు మరియు స్ట్రోక్‌ల ప్రమాదాన్ని తక్కువగా కలిగి ఉంటాయి.

శీతాకాలంలో అల్లం రసం తాగండి

సంప్రదాయ వంటల నుంచి ఆధునిక రుచుల వరకూ దాదాపు చాలావరకు వంటల్లో మనం అల్లం వాడుతుంటాం. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు బి3, బి6, బి9, ఐరన్, పొటాషియం, విటమిన్ సి, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు తో పాటు ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీనిలో జింజరాల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. చలికాలంలో అల్లం రసం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. అల్లం రసం ఎలా తయారు చేసుకోవాలి, తరచు అల్లం రసం తీసుకుంటే ఆరోగ్యానికి ఎలాంటి మేలు జరుగుతుందో ఈ స్టోరీలో చూద్దాం.?

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీనిలో జింజరాల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. అల్లంలో రోగనిరోధక పనితీరును మెరుగుపరిచే యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇది జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి.

జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.. అల్లం జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, మెరుగైన జీర్ణక్రియ, పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది ఉబ్బరం, అజీర్ణం, వికారం వంటి సమస్యలను దూరం చేస్తుంది.

ఈ 2 టానిక్స్ తాగితే జలుబు, ముక్కుదిబ్బడ మాయం అవుతాయ్.. ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు?.

శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తుంది..

అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరంలో మంట, జలుబు, దగ్గు, వైరల్ సమస్యల నుంచి ఇది ఉపశమనం కలిగిస్తుంది. దీని లోని ఔషధ గుణాలు శ్వాసనాళాన్ని క్లియర్ చేస్తాయి. ఇది గొంతు నొప్పిని తగ్గించడానికి, దగ్గు నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి. శ్వాసకోశ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లంలో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అల్లంలో ఉండే.. జింజెరోల్స్‌లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. శరీరంలోని మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇందులో సహజంగా ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల వాపులు, నొప్పులు అదుపులో ఉంచుతాయి.

బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో ఉంటాయి..

అల్లంలోని ఔషధ గుణాలు.. ఇన్సులిన్ విడుదలకు, సెన్సిటివిటీకి సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి తోడ్పడతాయి. డయాబెటిస్ ఉన్నవారు రోజూ అల్లం రసం తాగితే మేలు జరుగుతుంది.

గుండెకు మంచిది..

అల్లం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది, రక్తపోటును తగ్గిస్తుంది. ఈ కారకాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గుండె సమస్యలు వచ్చే ముప్పును తగ్గిస్తాయి.

నెలసరిలో ఆరోగ్యాన్ని తగ్గిస్తుంది..

నెలసరి సమయంలో అల్లం రసం తీసుకోవడం వల్ల అప్పుడు వచ్చే నొప్పులు నియంత్రణలో ఉంటాయి. అధిక రక్తస్రావాన్ని అరికట్టే సుగుణాలు దీనిలో ఉన్నాయని చెబుతున్నాయి.

మెదడు పనితీరు మెరుగుపడుతుంది..

అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడానికి సహాయపడతాయి. వయస్సు-సంబంధిత అభిజ్ఞా క్షీణత ప్రమాదాన్ని సమర్థవంతంగా తగ్గిస్తుంది. తరచు అల్లం రసం తీసుకుంటే.. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గుతారు..

రోజూ అల్లం రసం తాగితే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లం జీవక్రియను పెంచుతుంది, ఆకలిని నియంత్రిస్తుంది. తద్వారా బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది.

మీ వంటకు ఈ నూనె వాడితే.. గట్ ఆరోగ్యంగా ఉంటుంది..!

గట్ హెల్త్ పైనే మన పూర్తి శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. గట్ అనేది.. నోరు, అన్నకుహరం, గ్రసని, ఆహార వాహిక, జీర్ణాశయం, చిన్నపేగు, పెద్దపేగు, పురీష నాళం, పాయువు వరకు ఉంటుంది. మనం తినే ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు శరీరానికి అవసరమైన పోషకాలను శోషించుకొని వ్యర్థాలను బయటకు నెట్టివేయడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. మన పొట్టలో జీర్ణక్రియను సాఫీగా పూర్తి చేయడంతోపాటు రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే.. లక్షలాది మంచి బ్యాక్టీరియాలు ఉంటాయి. అవునంటే గట్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మన గట్ ఆరోగ్యానికి మేలు.

చియా గింజల నూనె.. చియా గింజల్లో ఒమేగా-3, ఒమేగా - 6 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఈ ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణక్రియ (శ్రేయస్సుకు తోడ్పడతాయి. చియా గింజల్లో ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. ఇది పేగు కదలికలను కూడా ప్రోత్సహిస్తుంది. చియా గింజల నూనె మీ గట్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. మీ సలాడ్స్‌లో చియా సీడ్ ఆయిల్ వేసుకుని తీసుకోండి.

వంటకు ఈ నూనె వాడితే.. గుండెకు మంచిది..!?

పొద్దుతిరుగుడు నూనె.. పొద్దుతిరుగుడు నూనె ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. సన్‌ఫ్లవర్ సీడ్ ఆయిల్‌లో విటమిన్ ఇ, ఒమేగా - 6 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి గట్‌ను కాపాడతాయి, మీ జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. సన్‌ఫ్లవర్ సీడ్ ఆయిల్‌లో ఫైటోస్టెరాల్స్, లినోలెయిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గించడానికి తోడ్పడతాయి.

అవిసె గింజల నూనె.. అవిసె గింజల నూనె ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ అద్భుతమైన మూలం. అవిసె గింజల నూనె గట్ - ఫ్రెండ్లీ ఆయిల్. ఈ నూనెలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి, ఇది జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. సాధారణ పేగు కదలికను, వాపును తగ్గిస్తుంది. ఈ నూనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఆరోగ్యకరమైన సమతుల్య గట్ వాతావరణానికి తోడ్పడతాయి. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గించడానికీ.. అవిసె గింజల నూనె సహాయపడుతుంది.

గుమ్మడి గింజల నూనె.. గుమ్మడి గింజల నూనెలో యాంటీ ఆక్సిడెంట్ ప్రొఫైల్ ఉన్న గట్ ఫ్రెండ్లీ ఆప్షన్. గుమ్మడి గింజల నూనెలో విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మీ పేగులను ఆక్సీకరణ ఒత్తిడి నష్టం నుంచి రక్షిస్తుంది. గుమ్మడి గింజల నూనెలో కరిగే ఫైబర్, మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ, పేగు కదలికలో ఫైబర్ కీలక పాత్రపోషిస్తుంది. మీ సలాడ్స్‌లో గుమ్మడి గింజల నూనె యాడ్ చేసుకుని తీసుకోవచ్చు.

నువ్వుల నూనె.. నువ్వుల నూనె గట్ ఆరోగ్యానికి అద్భుతమైన ఆప్షన్. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు నిండి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడానికి తోడ్పడతాయి. నువ్వుల నూనెలో ఒమేగా-3, ఒమేగా-6, ఒమేగా-9 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. నువ్వుల గింజల నూనెలో లిగ్నాన్స్ ఉన్నాయి. ఇది మంచి గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

హైపర్‌టెన్షన్ ఎన్ని రకాలో తెలుసా..?

హైపర్‌టెన్షన్.. ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటోన్న ఆరోగ్య సమస్యల్లో ఇదీ ఒకటి. ధమనుల్లో రక్తం అధిక ఒత్తిడితో ప్రసరించడం, ఇతర అంశాల వల్ల అధిక రక్తపోటు తలెత్తే అవకాశం ఉంది. వయసు మీదపడడం, జన్యుపరమైన అంశాలు అధిక రక్తపోటుకు దారితీయొచ్చు. ఉప్పు అధికంగా తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వంటివి హైపర్‌టెన్షన్‌ను తీవ్రతరం చేస్తాయి. దీనివల్ల గుండె పోటు, కిడ్నీ సమస్యలు.. వంటి ప్రాణాంతక అనారోగ్యాల బారిన పడే ముప్పు ఎక్కువగా ఉంటుంది. బీపీ పెరిగితే.. తీవ్రమైన తలనొప్పి, ఛాతి నొప్పి, తలతిరగడం, ఊపిరి అడకపోవడం, అందోళన, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. హైపర్‌టెన్షన్‌లో రకాలు, స్టేజ్‌లు గురించి పరాస్ హెల్త్ గుర్గావ్‌లోని కార్డియాలజీ డైరెక్టర్ ,యూనిట్ హెడ్ డాక్టర్ అమిత్ భూషణ్ శర్మ మనకు వివరించారు.?

హైపర్ టెన్షన్ రకాలు..

ప్రైమరీ హైపర్‌టెన్షన్‌ను ఎసెన్షియల్ హైపర్‌టెన్షన్ అని కూడా అంటారు. ఇది చెడు ఆహార అలవాట్లు, సరైన జీవనశైలి పాటించకపోవడం, వయస్సు మీదపడటం, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల.. ప్రైమరీ హైపర్‌టెన్షన్ ఎదురయ్యే ప్రమాదం ఉంది. ప్రైమరీ హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే.. కంట్రోల్‌లో ఉంటుంది.

సెకండరీ హైపర్‌టెన్షన్..

సెకండరీ హైపర్‌టెన్షన్ శరీరంలో కోలుకోలేని మార్పుల వల్ల వస్తుంది. ఈ హైపర్‌టెన్షన్‌ను మెడిసిన్ తీసుకోవడం, శస్త్రచికిత్స ద్వారా మాత్రమే నయం చేయవచ్చు. ధమనుల సన్నబడటం, అడ్డుపడటం, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్, గ్రంథి సమస్యల కారణంగా సెకండరీ హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదం ఉంది.?

రెసిస్టెంట్ హైపర్‌టెన్షన్..

రెసిస్టెంట్ హైపర్‌టెన్షన్ మందులతో కూడా నియంత్రించడం కష్టం. సెకండరీ హైపర్‌టెన్షన్ మాదిరిగానే, ఇది రావడానికి సరైన కారణాలు కూడా తెలియవు. కారణాన్ని గుర్తించిన తర్వాత, మెడిసిన్ ద్వారా విజయవంతంగా చికిత్స చేయవచ్చు.?

ప్రాణాంతక రక్తపోటు :

ఇది రక్తపోటు యొక్క అత్యంత తీవ్రమైన హైపర్‌టెన్షన్. దీని కారణంగా.. హైపర్‌టెన్షన్ పెరుగుతుంది. శరీరంలోని అవయవాలకు నష్టం జరుగుతుంది.

ఐసోలేటెడ్ సిస్టోలిక్ హైపర్‌టెన్షన్..

వృద్ధులలో ఇది అత్యంత సాధారణంగా కనిపిస్తుంది. ధమనులు గట్టిపడటం వల్ల ఇది జరుగుతుంది.

హైపర్‌టెన్షన్ స్టేజ్..

హైపర్‌టెన్షన్ కాలక్రమేణా వ్యక్తికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఇది పెరిగే కొద్దా దశల వారీగా పురోగమిస్తుంది. హైపర్‌టెన్షన్ నాలుగు దశలలో ఉంటుంది..

జనరల్..

ఈ దశలో, రక్తపోటు సాధారణంగా 120/80 mm Hg వద్ద ఉంటుంది. ఇలా ఉంటే వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నాడని అర్థం.

ఎలివేటెడ్..

ఈ దశలో, సిస్టోలిక్ రక్తపోటు 120 నుంచి 129 mm Hg మధ్య ఉంటుంది. డయాస్టోలిక్ రక్తపోటు 80 mm Hg కంటే తక్కువగా ఉంటుంది. ఇది ప్రధానంగా అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహార ఎంపికల కారణంగా వస్తుంది. అయినప్పటికీ... బరువు కంట్రోల్‌లో ఉంచుకోవడం, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. రెగ్యులర్ చెకప్, ఒత్తిడి నిర్వహణ కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

స్టేజ్ 1..

ఈ స్టేజ్‌లో ఒక వ్యక్తి హైపర్‌టెన్షన్ రీడింగ్ 130-139 mm Hg లేదా 80-89 mm Hg ఉంటుంది. డాక్టర్స్ ఈ దశలో మందులను సిఫార్సు చేస్తారు. అయినప్పటికీ, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, సోడియం తక్కువగా తీసుకోవడం, బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. ఇది కంట్రోల్‌లో ఉంటుంది.

స్టేజ్ 2..

హైపర్‌టెన్షన్ రీడింగ్ 140/90 mm Hg లేదా అంతకంటే ఎక్కువ ఉంటే.. స్టేజ్ 2 కింది వర్గీకరిస్తారు. స్టేజ్ 2 హైపర్‌టెన్షన్ ఉన్నవారికి స్ట్రోక్, గుండెపోటు ముప్పు ఎక్కువగా ఉంటుంది.

ఈ కూరగాయలను రాత్రి భోజనంలో తినకూడదు.. !

అరోగ్యంగా ఉండాలంటే కూరగాయలు తినడం చాలా అవసరం. కూరగాయలు అనేక పోషకాలతో నిండి ఉన్నాయి. కానీ ఇప్పటికీ రాత్రిపూట మనం తినకూడని కొన్ని కూరగాయలు ఉన్నాయి.

రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తినడం మానుకోండి. జీర్ణం కావడానికి సమయం పడుతుంది. దీని వలన మీరు ఉబ్బరం, కడుపు నొప్పి, గుండెల్లో మంట, అజీర్ణం అనుభవించవచ్చు.

బ్రోకలీ తినడం చాలా ఆరోగ్యకరమైనదిగా పరిగణించ బడుతున్నప్పటికీ, ఇందులో ట్రిప్టాఫాన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఈ కారణాల వల్ల మన శరీరం త్వరగా జీర్ణం కాదు.

శీతాకాలపు బఠానీలు ఒక పోషకమైన కూరగాయ, వీటిలో ఫైబర్, ప్రక్టోజ్ అధికంగా ఉంటాయి. ఇది మన జీర్ణవ్యవస్థపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. రాత్రిపూట దీన్ని ఎక్కువగా తింటే కడుపునొప్పి వస్తుంది. టొమాటోలు ఆసిడిక్గా ఉంటాయి. ఇది మీకు జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. టొమాటోలో మన మెదడు చురుగ్గా పనిచేసే అమినో యాసిడ్స్ ఉంటాయి కాబట్టి రాత్రిపూట వీటిని తినడం మానేయాలి. తీపి బంగాళాదుంపలను శీతాకాలపు సూపర్ ఫుడ్స్ అంటారు. కానీ మీరు వాటిని రాత్రిపూట తినకూడదు. వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటం వల్ల కడుపు ఉబ్బరం వస్తుంది. ఉల్లిపాయను దాదాపు ప్రతి ఇంట్లో వాడతారు కానీ రాత్రిపూట దీనిని తినడం వల్ల మీ ఆరోగ్యానికి హాని కలుగుతుందని మీకు తెలియదు. రాత్రిపూట పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల మీ నిద్రపై ప్రభావం పడుతుంది.

క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే ఆహారాలు ఇవి.. ..!

ముఖ్యంగా మాంసాన్ని ఎక్కువగా ఉడికించిన ఆహారాలు క్యాన్సర్ కారకాలను ఉత్పత్తి చేస్తాయి. ఇది మీ కణాల DNA ని మార్చగలదు. మీ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. వేయించిన ఆహారాన్ని ఎక్కువగా తినడం కొన్నిసార్లు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. వంట కోసం వేడి చేసిన వంట నూనెను మళ్లీ ఉపయోగించడం కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. అలాగే, ఎక్కువ ప్రాసెస్ చేసిన మాంసం. సాసేజ్‌ల వంటి ఎరువు, ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తినడం కొన్నిసార్లు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఉప్పు చేపల్లాంటి ఉప్పు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు కూడా కేన్సర్‌కు కారణం అవుతున్నాయి.

గొడ్డు మాంసం, మటన్ వంటి రెడ్ మీట్‌లను అధికంగా తీసుకోవడం వల్ల కూడా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి వీటి వినియోగాన్ని కూడా పరిమితం చేయండి. చక్కెర అధికంగా ఉండే ఆహారాలు, ఎక్కువ చక్కెర, ఇతర రసాయనాలను కలిగి ఉన్న కూల్‌డ్రింక్స్, అధిక తీపి ఉన్న ఆహారాలు కూడా కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయి. అలాగే, విపరీతమైన మద్యపానం కూడా కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి మద్యం కూడా తగ్గించండి. ఇది మొత్తం శరీర ఆరోగ్యానికి మంచిది. హైడ్రోజనేటెడ్ ఫ్యాట్స్ బదులు నెయ్యి, కొబ్బరి నూనె, వేరుశెనగ నూనె వాడటం ఉత్తమం. ఎనర్జీ డ్రింక్స్ జోలికి వెళ్లకపోవడమే మంచిది. బాగా వేడిగా ఉండే ఆహారం జోలికి వెళ్లొద్దు.

అలాగే, సిగరెట్, బీడీ వంటివి కాల్చొద్దు. పొగాకు ఉత్పత్తులు కూడా క్యాన్సర్ కారకాలుగా పనిచేస్తాయి. ఎండలో ఎక్కువగా తిరగకుండా ఉండాలి. సూర్యరశ్మి నుంచి రక్షణ అవసరం. ఇంటా, బయటా వాయు కాలుష్యాన్ని తగ్గించాలి.

క్యాన్సర్‌నూ అరికట్టేందుకు ముఖ్యంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి..శారీరక వ్యాయామం తప్పనిసరి. పిల్లలకు పాలివ్వడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది. హెపటైటిస్ బి, హెపటిటీ సోకకుండా చిన్నారులకు వ్యాక్సిన్లు వేయించాలి. అలాగే, పెద్దవాళ్లు ఎప్పటికప్పుడు క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లలో పాల్గొనాలి.

దాల్చిన చెక్క పొడిని పాలలో కలుపుకుని తాగితే?

దాల్చిన చెక్క. ఈ మసాలా దినుసునుపాలలో కలిపి తాగడం వల్ల రాత్రిపూట ఒత్తిడిని తగ్గిస్తుంది. మీరు మంచి నిద్రను పొందేలా చూసే ఆరోగ్యానికి చురుకైన విధానంలో భాగమయ్యే పానీయం ఇది. దాల్చిన చెక్క పాలు తాగితే కలిగే అరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. దాల్చిన చెక్క పాలు తాగితే జలుబు, దగ్గు నివారణిగా పనిచేస్తుంది. గోరువెచ్చని పాలలో దాల్చినచెక్క కలిపి తాగడం వల్ల మంచి నిద్ర వస్తుంది.

నోటి సంరక్షణకు దాల్చిన చెక్క బాగా సహాయపడుతుంది. దాల్చిన చెక్క బరువు తగ్గడాన్ని సులభతరం చేస్తుంది. దాల్చిన చెక్కను గోరువెచ్చని పాలలో కలిపి తీసుకుంటే నొప్పి నివారణిగా పనిచేస్తుంది. దాల్చిన చెక్క గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. టైప్-2 మధుమేహ రోగులకు మేలు చేస్తుంది. ఆర్థరైటిస్, ఎముక సమస్యల నుంచి బైటపడేస్తుంది.

అనతి కాలములో నగర ప్రజల మదిని దోచుకున్న జోష్ అలుక్కాస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వ్యాపార రంగంలో అనతి కాలములో నగర ప్రజల మదిని దోచుకున్న బంగారు షోరూం జోష్ అలుక్కాస్ అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె నగరంలోని సంపత్ వినాయక గుడి వద్ద ఉన్న జోష్ అలుక్కాస్ షోరూం 12వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరము వ్యాపార రంగానికి ఎంతో అనుకూలమని ఎన్నో సంస్థలు తమ వ్యాపారాలను నగరంలో ఏర్పాటు చేసి తమ వ్యాపారాలను కొనసాగిస్తూ, ఎంతోమందికి ఉపాధి తో పాటు సమాజసేవ చేయడం హర్షణీయమన్నారు. అలాగే జోష్ అలుక్కాస్ తమ వ్యాపార విస్తరణలో భాగంగా 5 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో 100 షోరూంలు విస్తరించే పథకాన్ని సంస్థ చైర్మన్ ప్రకటించారని తెలిపారు. వ్యాపారము సమాజసేవ రెండు తమ ప్రధాన దృక్పథంతో జోష్ అలుక్కాస్ నగర పరిధిలో పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కావలసిన కంప్యూటర్ల పరికరాలను అందించేందుకు 6, 96, 200 రూపాయలను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించారని తెలిపారు. 12వ వార్షికోత్సవం సందర్భంగా వినియోగదారులు ప్రతి 50 వేల రూపాయల పైబడి కొనుగోలు పై బంగారు నాణెం ఉచితంగా అందిస్తుందని, స్టూటిన ఆభరణాలపై 7 శాతం తగ్గింపు, పాత బంగారు ఆభరణాలు మార్పు, ప్రతి కొనుగోలు పై ఉచిత బహుమతులు అందిస్తుందని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోస్ అలుక్కాస్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఈఎస్ మాధవన్, మేనేజర్ ధార్మి, ఏరియా మేనేజర్ హానన్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టా గోష్టి కార్యక్రమం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మ శ్రీ

రాపికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మట్టవాని పాలెం గ్రామంలో ఇష్టా గోష్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి చోడవరం నియోజకవర్గం శాసన సభ సభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజలు స్థానిక ఎమ్మెల్యే ధర్మ శ్రీ కు ముఖ్యం గా భూమి సర్వే పాసు పుస్తకాలు కోసం, జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కొళాయి ఏర్పాటు కోసం, చేతి బోర్ కావాలని కోరారు. ఈ విషయాలు పై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధించిన అధికారులు తో మాటలాడి ఆయా సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడూరులో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం, కోడూరు పంచాయతీ, గొల్లపేట గ్రామంలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన బ్లడ్ క్యాంప్(రక్తదాన శిబిరాన్ని) మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సంధర్భంగా శ్రీకృష్ణ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పచ్చికూర రాము, తలారి కాశి నాయుడు, దాడి సెంటారావు, రాకోటి అప్పారావు, కరణం రమణ, తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టియు యూనిట్ తరపున పి. వి.ఎం.నాగ జ్యోతికి ఘన సన్మానం

రాపికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలం పి.ఆర్.టి.యు యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు అందరూ కళ్యాణపులోవ లో వన సమారాధన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వన సమారాధనలో రోలుగుంట మండలంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శ్రీమతి పీ.వీ.ఎం నాగజ్యోతి ఘనవిజయాలను గుర్తిస్తూ పిఆర్టియు జిల్లా నాయకులు మడ్డు శ్రీను , డి గోపీనాథ్ మండల ప్రెసిడెంట్ వీర ప్రకాష్ , రాష్ట్ర కార్యదర్శి జి.పి.ఎస్ నాయుడు , MEO తలుపులు మొదలగు ప్రముఖుల చేతుల మీదుగా ఉపాధ్యాయిని నాగజ్యోతి కు ఘన సన్మానం జరిగింది.

ఉపాధ్యాయిని పి.వి.ఎం నాగజ్యోతి ఘనవిజయాలను సాధిస్తూ పలువురు ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

చంద్రబాబు నిర్ణయాలను తప్పుపట్టను: కేశినేని నాని

తెలుగుదేశం పార్టీకి రాజినామా చేస్తానని ప్రకటించిన ఎంపీ కేశినేని నాని లోక్‌సభ స్పీకర్ అపాయింట్‌మెంట్ కోరినట్టు చెప్పారు. విజయవాడ ఎంపీ పదవికి రాజినామా చేసి, రాజినామా లేఖను స్పీకర్‌ను కలిసి అందజేస్తానని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా చింతలపాడులో మీడియాతో మాట్లాడుతూ ఈ దఫా తర్వాత విరామం తీసుకుంటానని రెండున్నరేళ్ల క్రతమే తన వాళ్లకి చెప్పానని గుర్తు చేశారు. పార్టీ, అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయాలను తాను తప్పుబట్టబోనని స్పష్టం చేశారు. కార్యకర్తలతో చర్చించిన తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని నాని వివరించారు.

పార్టీకి తన అవసరం లేదని చంద్రబాబు భావించిన తర్వాత పార్టీలో కొనసాగడం కరెక్ట్ కాదంటూ ఈ ఉదయం నాని ఎక్స్ ద్వారా వెల్లడించారు. తొలుత లోక్‌సభకు ఆ తర్వాత పార్టీ సభ్యత్వానికి రాజినామా చేస్తానని ప్రకటించారు.

కనకదుర్గమ్మ ఆలయానికి భవానీ భక్తులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంలో శ్రీ గంగ పరదేశమ్మ భవాని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి చండీ యాగ దీక్షలు శనివారంతో పూర్తయ్యాయి. భవానీ మాల దంచిన భక్తులందరూ ఇరుముడి కట్టుకొని విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరుగు శ్రీ చండీ యాగ పూర్ణాహుతిలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాంట్రేగుల శ్రీరామ్ దంపతులు, గురు భవాని మద్దాల శ్రీను,.కే సుబ్బు, కే వెంకట, బీ వర, వి మహేష్, ఎం గోపి, బి ఆది, ఎం సుబ్బు, పి యుగంధర్, కే సాంబ, బి గంగాధర్, డి కుమార్, కే శంకర్రావు, ఎం నాగేష్,శ్రీ గంగ పరదేశమ్మఆశ్రమం భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

22వ వార్డులో పీతల గోవింద్ చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22 వ వార్డులో సచివాలయం 1086146,1086148 1086151,1086152 గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాల మేరకు 3000 రూపాయలు పెంచిన సందర్భంగా పీతల గోవింద్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది అలాగే కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సూర్యుడు ఉదయించక ముందే అవ్వ తాతల ముఖంలో చిరునవ్వులు చిందించాలనే సంకల్పంతో ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్‌తో పెన్షన్ పంపిణీ విధానాన్ని ప్రవేశపెట్టారని అన్నారు గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ తీసుకోవడానికి వృద్ధులు అనేక నరకయాతన అనుభవించే వారని పేన్షన్ ఏ రోజు ఇస్తారో ఎక్కడ ఇస్తారో తెలియని పరిస్థితిలో అవ్వ తాతలు అనేక బాధలు పడేవారని కానీ నేడు అటువంటి బాధలు లేకుండా వాలంటరీ లు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం ద్వారా అవ్వా, తాతలు చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు కార్యక్రమంలో పీతల గోవింద్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ & 22 వార్డ్ అధ్యక్షులు , సచివాలయం కన్వీనర్లు ,వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ తైక్వాండో పోటీలలో డైట్ కాలేజ్ విద్యార్థిని కి గోల్డ్ మెడల్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవల విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో పోటీలలో స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం లో మొదటి సంవత్సరం చదువుతున్న యు.జయశ్రీ సీనియర్స్ 57కేజి విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి. సిహెచ్ శ్రీనివాస రావు తెలిపారు. తమ కళాశాల విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల కళాశాల చైర్మన్ శ్రీ దాడి రత్నాకర్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ కె.పార్వతి,అకాడమిక్ కోఆర్డినేటర్ ఎ .కృష్ణవాగ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ బి.శేషగిరి రావు,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తపరిచారు.

స్మశాన వాటిక పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాస్

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం 2 స్మశాన వాటికలలో కోటి 91 లక్షలు విధులతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. అధికారులను ,పనులు వేగవంతంగా చేయించాలని ఆదేశించారు.

తగరపువలసలో 26వ రోజుకు చేరిన అంగనవాడి కార్యకర్తల సమ్మె

భీమునిపట్నం/తగరపువలస, (విశాఖ సమాచారమ్): శనివారం అంగనవాడి కర్తల రిలే నిరాహార దీక్షలు తాత థియేటర్ రాజశేఖర్ విగ్రహం వద్ద తగరపువలస ప్రారంభించిన సిఐటియు భీమిలి జోన్ ప్రెసిడెంట్ అంగనవాడి కార్య కర్తలకు లకు పూల మాలలు వేసి దీక్షలో కూర్చోబెట్టారు 26రోజుకు చేరుకున్న అంగనవాడి కార్యకర్తల సమ్మె ఈ సందర్భంగా అంగనవాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అంగనవాడి కార్యకర్తలను హెచ్చరిస్తూ ప్రత్యామ్నాయం చూస్తామనే జి ఓ ను వెనక్క తీసుకోవాలని కనీస వేతనం సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం 26000 జీతం చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని పిల్లలకు అందించే పౌష్ట ఆహారాలు నాణ్యమైన సకాలంలో అందించాలని అంగన్‌వాడి మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా గుర్తించాలని కోరారు. అంగన్వాడి పోరాటానికి యుటిఎఫ్ మండల కమిటీ మద్దతు తెలుపుతూ కార్యదర్శి రాము మాట్లాడుతూ అంగనవాడి కార్యకర్తల పోరాటం గతంలో ఉన్న ప్రభుత్వాలు చెవి చూసాయని జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి అంగనవాడి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు తెగేవరకు లాక్కుంటూ మొత్తం చూడాలని మహిళకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు.

ప్రస్తుతం ఉన్న నిత్యవసర సరుకులు ధరలు పెరిగిపోవడంతో అంగనవాడి కార్యకర్తలు చాలి చాలని జీతంతో బ్రతకడం ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి కావున వెంటనే డిమాండ్లు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్ట్‌నాయకులు పద్మ అధ్యక్ష కార్యదర్శులు శ్రీదేవి లక్ష్మి ఎస్వీ లక్ష్మి ధనలక్ష్మి అనురాధ కుమారి కార్యకర్తలు పాల్గొన్నారు అంగన్వాడి పోరాటానికి ఆటో సంఘమద్దతు తెలిపింది.

మండలం లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో కవగుంట గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు ,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గల రాజేశ్వరరావు, అలాగే సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ, గృహ నిర్మాణ శాఖ, వ్యవసాయ శాఖ ,వెలుగు, ఉపాధి హామీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే రాజేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య, ఆయుష్మాన్ భవ, పీఎం కిసాన్, ఉపాధి హామీ, ఉచిత ఉజ్వల గ్యాస్ పథకం ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టు, బీమా సౌకర్యం, జల జీవన మిషన్ మొదలగు పథకాలను అందిస్తుందని తెలిపారు. వాటిని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కూడా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం మా గ్రామ పంచాయతీలకు నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు. గతంలో గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు నిధులు జమ అయ్యేవని వాటిని గ్రామపంచాయతీ మౌళిక సదుపాయాల కల్పన కొరకు ఉపయోగించే వాళ్ళమన్నారు. కానీ రెండోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమ పంచాయతీలకు నిధులు రావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఇకనుంచి అయినా సరే కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు వచ్చే విధంగా మీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వామి సచివాలయ సిబ్బంది శ్యాము, రాజేంద్ర, శరత్, వార్డు మెంబర్లు పలువురు పాల్గొన్నారు.

విలేకరుల ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో అర్హులైన విలేకరులందరికి ఇళ్ల స్థలాలు మంజూరుచేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన జర్నలిస్టుల హౌసింగ్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలననుసరించి అక్రిడేషన్ ఇతర అర్హతలు గల విలేకరులు ఎంతమంది ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నదీ వారిలో అర్హులైన వారికి ఎంత భూమి అవసరమున్నది లెక్క గట్టి వెంటనే తెలియజేయాలని, అదేవిధంగా సమూరుగా ఎంతమందికి ఇళ్ల స్థలాలు ఇవ్వవలసి వస్తున్నది దానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలు ఏ ఏ ప్రాంతాల్లో ఉన్నది వెంటనే తెలియజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇప్పటికే పరిశీలించిన దరఖాస్తులు అరవ తేదీ వరకు వచ్చే దరఖాస్తులలో ఎంతమంది అర్హులు ఉంటారో సమూరుగా తెలియజేయాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కే.ఇంద్రావతిని ఆదేశించారు. ఇళ్ల స్థలాల విషయంలో అర్హత గల విలేకరులందరినీ వీలైనంత తొందరగా గడువులోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులైన జర్నలిస్టులను కోరారు. అలాగే ఎటువంటి అభ్యంతరాలు లేని అవసరమైన భూమిని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, సర్వేపట్టాల ఆర్డిఓ హెచ్. వి. జయరాం, కమిటీ సభ్యులు సాకి జిల్లా బ్యూరో లోవరాజు, సూర్య రిపోర్టర్ జోగి నాయుడు, సాకి టీవీ జిల్లా రిపోర్టర్ స్వామి నాయుడు, డిజపిఆర్ఓ కే. ఇంద్రావతి, డిపిఆర్ఓ డి.సాయి బాబా, సమాచార ఇంజనీర్ ఏ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ ఐ.ఎన్.టి.యూ.సి నేత,మాజీ వర్క్ కమిటీ సభ్యుడు కె.ఎన్.రాజు మృతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తూర్పు నౌక దళం నేవల్ డాక్ యార్డ్ మాజీ ఉద్యోగి కె.ఎన్.రాజు (68) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన నేవల్ డాక్ యార్డ్ గుర్తింపు పొందిన కార్మిక సంఘం ఐ.ఎన్.సి. ఎంప్లాయిస్ యూనియన్ లో అనేక పదవుల చేపట్టి కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు.1988 నుంచి 1994 వరకు వర్క్స్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. మాజీ మంత్రి కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరావు కు స్వయాన అన్న కొడుకు ఆయన కుటుంబం రాజకీయ నేపథ్యం కావడం మూలంగా ట్రేడ్ యూనియన్ రంగంలో ఆసక్తి కలిగి ఐ.ఎన్.టి. యూ.సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి గారితో పరిచయం ఏర్పడచుకొని జిల్లా లోఅనేక పదవులు చేపట్టారు. ఆయన మృతి పట్ల నేవల్ డాక్ యార్డ్ ఐ.ఎన్.టి. యూ. సి. ఐ.ఎన్.సి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తూ వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుతూ.. యూనియన్ ఆఫీసులో ఇంటక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంత్రి రాజశేఖర్, భోగవల్లి నాగభూషణరావు, ఐ. ఎన్.సి.ఇ.యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ పారపూడి రవి, మాజీ ఇంటక్ నాయకులు బి.వి.అప్పా రావు నివాళులు అర్పించారు.

మంత్రిని తొలగించే అధికారం గవర్నర్ కు లేదు.. తేల్చిన సుప్రీం

ఒక రాష్ట్ర మంత్రి మీద ఆరోపణలు వచ్చినంత మాత్రాన ఆయనపై వేటు వేసే అధికారం గవర్నర్ కు లేదన్న విషయాన్ని స్పష్టంగా చెప్పినింది దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు. తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజిని మంత్రిపదవి నుంచి తొలగిస్తూ తమిళనాడు రాష్ట్ర గవర్నర్ తీసుకున్న నిర్ణయం సరికాదని.. ఆయనకు ఆ అధికారం లేదని సుప్రీం పేర్కొంది. రాష్ట్ర మంత్రివర్గసిఫార్సు ఆధారంగానే గవర్నర్ వ్యవహరించాలని.. గవర్నర్ కు తనకు తానుగా వేటు వేసే అధికారం లేదని సుప్రీం ధర్మాసనం తేల్చింది.

రవాణా శాఖలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి భారీగా సొమ్ము వసూలు చేశారంటూ మంత్రి సెంథిల్ బాలాజి మీద తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. వీటిపై ఈడీ అధికారులు సైతం ఆయన్ను గత ఏడాది జూన్ 13న అరెస్టు చేవారు. ఈ నేపథ్యంలో సెంథిల్ ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ రాష్ట్ర గవర్నర్ నిర్ణయాన్ని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. గవర్నర్ ఆదేశాల్ని అమలుపై న్యాయవాది ఎంఎల్ రవి మద్రాస్ హైకోర్టులోనూ.. తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అరెస్టు అయిన మంత్రి సెంథిల్ బాలాజిని మంత్రిగా ఎలా కొనసాగిస్తారంటూ ప్రశ్నించారు.

అయితే.. ఈ పిటిషన్ ను విచారణకు మద్రాసు హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. దీంతో.. దీన్ని సుప్రీంలో సవాలు చేశారు. ఈ నేపథ్యంలో సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రాథమికంగా పరిశీలిస్తే హైకోర్టు తీరు సరైనదన్న సుప్రీం.. 'ఒక రాష్ట్ర గవర్నర్ తనకు తానుగా మంత్రిని బర్తరఫ్ చేయలేరు. రాష్ట్ర మంత్రివర్గం చేసే సిఫార్సులకు అనుగుణంగా మాత్రమే గవర్నర్ వ్యవహరించాలి" అని తేల్చేయటం ద్వారా.. గవర్నర్ పరిధి.. పరిమితులు ఏమిటన్నవి మరోసారి స్పష్టమైందని చెప్పాలి.

గుండెపోటుతో పదో తరగతి విద్యార్థి మృతి

దేశంలో గుండె పోటు మరణాలు పెరుగుతోన్నాయి. వయస్సుతో సంబంధం లేకుండా గుండె పోటుతో మరణిస్తున్నారు. చదువుకునే పిల్లలకు కూడా గుండె పోటు వస్తుంది. ఈ నేపథ్యంలో ఆందోళన నెలకొంది. తాజాగా మహబూబ్ నగర్ జిల్లా ధన్వాడ మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల స్కూల్‌లో టెన్త్ చదువుతున్న ఓ విద్యార్థి గుండెపోటుతో మృతి చెందాడు. మహబూబ్ నగర్ జిల్లా ధన్వాడ మండలం బుడుమతండాకు చెందిన ఎం.శ్రీకాంత్ కొండాపూర్ గురుకులంలో పదో తరగతి చదువుకుంటున్నాడు.

శ్రీకాంత్ సహచర విద్యార్థులతో కలిసి టిఫిన్ తిన్నాడు. తర్వాత ప్లేట్ ను పై అంతస్తులో ఉన్న తన గదిలో పెట్టేందుకు వెళ్లాడు. తిరిగి మెట్లు దిగుతూ కిందపడిపోయాడు. వెంటనే విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. శ్రీకాంత్ ను వెంటనే నారాయణపేట ఆస్పత్రికి తరలించారు. అయితే శ్రీకాంత్ అప్పటికే మరణించినట్టు వైద్యులు తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే పిట్టెం పర్లిక రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గత సెప్టెంబర్ లో గుజరాత్‌లోని సూరత్‌లో గురువారం 12 ఏళ్ల పాఠశాల విద్యార్థి తరగతిలో కుప్పకూలిపోయింది. ఆమెను ఆస్పత్రికి తరలించలోగానే ప్రాణాలు విడిచింది. విద్యార్థిని గుండెపోటుతో మరణించినట్టు వైద్యులు తెలిపారు. బాలిక గుండెపోటుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయింది.

కొద్ది నెలల క్రితం సికింద్రాబాద్ లో ఓ కానిస్టేబుల్ జిమ్ చేస్తూ సడెన్ గా కుప్పకూలిపోయాడు. అతడిని ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మరో ఘటనలో ఓ వ్యక్తి హల్లి ఫంక్షన్ కు హాజరయ్యాడు. పెళ్లి కొడుకుకు పసుపు రాసేందుకు సిద్ధమయ్యాడు. ఉలోపే అతని కుప్పకూలిపోయాడు. అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించగా.. కొద్ది రోజుల చికిత్స అనంతరం మృతి చనిపోయాడు.

రూ.66 లక్షల వ్యయంతో పేలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 3 వ జోన్ 16 వ వార్డు పరిధిలోని పాత వెంకోజిపాలెం, కేఆర్ఎం కాలనీ, మద్దిలపాలెం%%% తదితర ప్రాంతాలలో సుమారు రూ.66 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ కార్పొరేటర్ మొల్లి లక్ష్మి తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించడం జరుగుతుందని అందులో భాగంగా 16 వ వార్డు పరిధిలోని సుమారు 66 లక్షల రూపాయలు వెచ్చించి సిసి రోడ్లు, సిసి కాలువలు, వరద నీటి కాలువల నిర్మాణానికి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడం తోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వైయస్సార్ సిపి నాయకులు మొల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ బ్యాంకు ప్రభుత్వ భవనంలో నడపాలి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండల కేంద్రము లో ప్రభుత్వ అధీనంలో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) గిరిజ నేతరుడైన రంగా వెంకట సత్యనారాయణ మూర్తి అక్రమ భవనంలో 18 వేల రూపాయలు అద్దె చెల్లించి ప్రభుత్వ బ్యాంకు నడపడం ఆదివాసి హక్కులు చట్టాలు ఉల్లంఘించడమేనని తక్షణమే చర్యలు తీసుకుని ప్రభుత్వ భవనంలో ఏపీజీవీబీ బ్యాంకు నడపాలని పాడేరు ఐటిడిఏ పిఓని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ అరకువేలి మండల అధ్యక్షులు జి బుజ్జిబాబు ఆదివాసి నిరుద్యోగుల సంఘం కన్వీనర్ కుమిడి రమేష్ బృందం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడమైనది.

అరకు నియోజకవర్గ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అరకువేలి డుంబ్రిగూడ అనంతగిరి మూడు మండలం పరిధిలో గల ఆదివాసులకు సేవలు అందిస్తూ ప్రభుత్వ అధీనంలో నడుస్తున్న ఏపీజీవీబీ బ్యాంకును ఆదివాసి హక్కులు చట్టాలు ఉల్లంఘించి ప్రభుత్వమే గిరిజనేతరుడి అక్రమ భవనంలో నడపడం అన్యాయమని అరకువేలి మండల కేంద్రంలో గతంలో మాక్స్ బ్యాంక్ సొసైటీ నడిపిన ప్రభుత్వ భవనం, ప్రాథమిక జ్యుడీషియల్ కోర్టు నడిచిన ప్రభుత్వ భవనం, ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్ ఖాళీగా ఉన్నాయని కానీ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు గిరిజనేతరుడి అక్రమ బహుళ అంతస్తు భవనంలో ప్రభుత్వ బ్యాంకు నడపడం దుర్మార్గమని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నాం.

అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగించడం దుర్మార్గం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి ఎస్మా జీవోను ఉపసంహరించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

గత 26 రోజులుగా శాంతియుతంగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారు. ఇవ్వుడు వారిని ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెపై నిషేధం విధించడం అప్రజాస్వామికమైన చర్య. సమ్మెను నిషేధిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం అత్యంత దుర్మార్గమైనది. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ చర్యల ద్వారా సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకోవడం అనైతికతమైనది. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు ఖండిరచాల్సిందిగా విజ్ఞప్తి చేస్తోంది. ప్రజలందరూ అంగన్‌వాడీలకు అండగా నిలబడవలసిందిగా కోరుకున్నాం.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాదయాత్ర సందర్భంగా తెలంగాణ కంటే అదనంగా వేయి రూపాయలు జీతం ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పడం సరైనదికాదు. సుప్రీంకోర్టు అంగన్వాడి టీచర్లందరికీ గ్రాట్యూటీ అమలు చేయాలని తీర్పునిచ్చింది. కర్ణాటక, గుజరాత్, హర్యాన రాష్ట్రాల్లో అమలు చేస్తున్నా మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం అన్యాయం. అంగన్వాడీ టీచర్ల పై పని భారం పెరుగుతోంది. యాప్‌ల పేరుతోను మరియు రాజకీయంగా వేధింపులకు గురి చేస్తున్నారు. పెరిగిన ధరలకు తగ్గట్లుగా వేతనాలు లేకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడానికి సత మతమౌతున్నారు. వీటన్నిటిని పరిష్కారం చేయాలని ప్రభుత్వం దృష్టికి అనేక మార్లు తీసుకెళ్లినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. గత్యంత లేని పరిస్థితులు అంగన్వాడీలు సమ్మెబాట పట్టారు. ఇప్పటికైనా ప్రభు త్వం వారి సమస్యలను పరిష్కరించి ఎస్మా జీవో2ను ఉపసంహరించు కోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని సిపిఎం హెచ్చరిస్తోంది.

కోట్లాది ప్రజల గుండెచప్పుడు "జగనన్న"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పెన్షన్ పెరిగింది... దైర్యం పెరిగింది. అవ్వ తాతలకు రూ. 3000 పించి ఇన్సన్ లేకుండా ఇంట వద్దకే వాలంటరీలతో పంపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. దక్షిణం నియోజకవర్గం పరిధి 35వ వార్డులో శ్రీ సైఁడ పైడిశెట్టి నాయుడు కల్యాణ మండపంలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం శనివారం నిర్వహించారు. కోట్లాది ప్రజల గుండెచప్పుడు విన్న నేతగా వాలంటరీ వ్యవస్థను ప్రణాళికగా చేశారన్నారు. గత ప్రభుత్వంలో చాలీచాలని పెన్షన్లు అవ్వతాతలకు నానా అవస్థలు పెట్టి క్యూలో ఉంటే వస్తాడో రాడో అన్న టెన్షన్ ఉండేది అన్నారు. కానీ నేడు జగనన్న పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నెలకు 2000 కోట్లు కాగా దాదాపు ఈ ఐదేళ్లలో లక్ష కోట్లు రూపాయలు పెన్షన్ కు ఖర్చు చేశారని ఎమ్మెల్యే వాసుపల్లి అన్నారు. జగన్ మళ్లీ సి.ఎం అవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. జగన్ పాలన త్రిరామ రాజ్యం తలపిస్తుందన్నారు.

ప్రజల సేవే ఆనందంగా జగన్ భావిస్తున్న జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

నియోజక వర్గంలో ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థిక సాయం చేస్తున్నాను.. దక్షిణ నియోజక వర్గంలో టిడ్కో 4640 ఇళ్లు నిర్మాణం పూర్తయి త్వరలో లబ్ధిదారులు అందజేయనున్నారు. ఆ పండుగ కూడా చేసుకుందామని, అంద రికీ ఇళ్ళు తాళాలు అందజేసే ప్రక్రియ త్వరలో మొదలవుతుందని చెప్పారు.

టీడీపీ జనసేన నేతల కల్లబొల్లి మాటలు నమ్ముద్దని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-4 కే శివప్రసాద్, ఏపీడీ పుణ్యవతి, కార్పొరేటర్లు కోడిగుడ్ల పూర్ణిమ, తోట పద్మావతి, మండల ప్రెసిడెంట్స్ పీతల వాసు, బాపు ఆనంద్ & శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, వార్డు అధ్యక్షులు అలుపనకనకారెడ్డి, మూలే రామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిస్ రామానంద్, సనపల రవీంద్ర, సిటీ సెక్రటరీ అడివిప్ప, సుబ్రహ్మణ్యం, బోణి దేవా, ముజీబుఖాన్, కోరాడ, బెవర, భాజాపల్లి, తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లుగా లావాదేవీలు జరపని ఖాతాలపై బ్యాంకులకు ఆర్బీఐ మార్గదర్శకాలు

గత రెండేళ్లుగా ఎలాంటి లావాదేవీలు జరపని బ్యాంకు ఖాతాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బ్యాంకులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. గత రెండేళ్లుగా లావాదేవీలు జరపని బ్యాంకు ఖాతాల్లో మినిమమ్ బ్యాలెన్స్ లేదంటూ వాటిపై రుసుం విధించవద్దని స్పష్టం చేసింది.

ఒకవేళ ఆయా ఖాతాలు వాడుకలో లేవు అని బ్యాంకులు గుర్తిస్తే ఆ విషయాన్ని ఖాతాదారులకు ఫోన్ సందేశాలు, లేఖ, ఈ-మెయిల్ ద్వారా తెలియజేయాలని సూచించింది. ఖాతాదారులు అందుబాటులో లేకపోతే వారి నామినీకి ఆ సమాచారం అందించాలని పేర్కొంది.

విద్యార్థులు ఉపకారవేతనాల కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నగదు బదిలీ కోసం తెరిచిన బ్యాంకు ఖాతాలు రెండేళ్లకు పైబడి వాడుకలో లేకపోయినా, వాటిని నిరుపయోగ ఖాతాలుగా గుర్తించరాదని ఆర్బీఐ వెల్లడించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా మార్గదర్శకాలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు (అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లు) పెరిగిపోతున్న నేపథ్యంలో ఆర్బీఐ ఈ మేరకు స్పందించింది. అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించడంలో భాగంగానే తాజా సర్క్యులర్ జారీ చేసింది.

2023 మార్చి నాటికి దేశంలోని వివిధ బ్యాంకుల్లో అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.42,272 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఇలాంటి ఖాతాల్లో ఉన్న డిపాజిట్లను ఖాతాదారుల వారసులు, నామినీలు క్లెయిమ్ చేసుకునేందుకు వీలుగా ఆర్బీఐ యూడీఏఐఎం పేరిట ప్రత్యేక పోర్టల్ ను ప్రారంభించింది.

కాగా, పదేళ్లకు పైబడి ఓ ఖాతాలో డిపాజిట్ ను ఎవరూ క్లెయిమ్ చేయకపోతే... ఆ మొత్తాన్ని 'డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్ నెస్ నిధి' పథకానికి బదిలీ చేస్తారు.

దట్టమైన పొగమంచు కారణంగా రైల్వేకు రూ.1.22 కోట్ల నష్టం

దట్టమైన పొగమంచు రైల్వేశాఖపై తీవ్ర ప్రభావం పడింది. తీవ్ర చలిగాలులు, పొగమంచు వల్ల పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పొగమంచు వల్ల 20 వేల మంది ప్రయాణికులు తమ టికెట్లను కూడా రద్దు చేసుకోవడం జరిగింది. ఈ రద్దుతో రైల్వేశాఖకు తీవ్ర నష్టం వాటిల్లింది.

ఉత్తరాది రాష్ట్రాల్లో తీవ్రమైన పొగమంచుతో రైల్వే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దట్టమైన పొగమంచు కారణంగా పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. టిక్కెట్ల రద్దుతో రైల్వేశాఖకు రూ. 1.22 కోట్ల నష్టం వాటిల్లిందని భారతీయ రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఉత్తరాదిలోని చాలా జిల్లాల్లో తీవ్ర పొగమంచు కారణంగా భారతీయ రైల్వే కార్యకలాపాలు చాలావరకూ దెబ్బతిన్నాయని రైల్వేశాఖ అధికారులు వెల్లడించారు.

డిసెంబర్ నెలలో భారతీయ రైల్వే పరిధిలోని మొరాదాబాద్ డివిజన్‌లో తీవ్ర పొగమంచు కారణంగా, చలిగాలుల ప్రభావంతో ప్రయాణికులు 20వేల టికెట్లను రద్దు చేశారు. టిక్కెట్లను రద్దు చేసుకున్న ప్రయాణికులకు రూ.1.22 కోట్లు తిరిగి చెల్లించామని మొరాదాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ రాజ్ కుమార్ సింగ్ తెలిపారు. రిజర్వ్ చేసిన టిక్కెట్లలో 4,230 జనరేటెడ్ టిక్కెట్లు రద్దు చేయగా, 3,239 టిక్కెట్లు మొరాదాబాద్‌లో రద్దు చేయడం జరిగింది. చలిగాలుల ప్రభావంతో, పొగమంచు కారణంగా తక్కువ ఆక్యుపెన్సీ ఉన్న రైళ్లను రద్దు చేసినట్లు సింగ్ పేర్కొన్నారు. 3వేల 917 టిక్కెట్లు హరిద్వార్‌లో, 2వేల 448 ఇతర డెహ్రాడూన్‌లో రద్దు చేయబడ్డాయి.

మార్చి వరకు 42 రైళ్లు క్యాన్సిల్ : పొగమంచు కారణంగా తక్కువ ఆక్యుపెన్సీ ఉన్న రైళ్లను రద్దు చేశామని సింగ్ పేర్కొన్నారు. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తూర్పు రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో జనవరి 6 వరకు రాత్రి, ఉదయం చాలా గంటలపాటు దట్టమైన పొగమంచు పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు. మార్చి వరకు 42 రైళ్లు క్యాన్సిల్ అయ్యాయని, ఈ రద్దు కారణంగా తాము ప్రజలకు 1.22 కోట్ల రూపాయలు తిరిగి ఇచ్చామని ఆయన వివరించారు.

హిందూ డిక్లరేషన్ సాధన కు విశాఖ లో రౌండ్ టేబుల్ సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హిందూ డిక్లరేషన్ డిమాండ్ తో ధార్మిక, సామాజిక ప్రముఖులతో ఈనెల జనవరి 9 వ తేదీన మంగళవారం విశాఖపట్నంలో రౌండ్ టేబుల్ నిర్వహించనున్నట్లు హిందూ ధార్మిక పరిషత్ ఆధ్యక్షుడు బుధరాజు శివాజీ తెలిపారు. రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ ఐ వై ఆర్ కృష్ణారావు గౌరవ అధ్యక్షులుగా చట్టబద్ధత కలిగిన హిందూ కమిషన్ కోసం పోరాడుతున్నదని తెలిపారు. హిందూ దేవాలయాలను దేవాదాయ శాఖ నుంచి విముక్తి చేయాలని, హిందూ ఆలయాల ఆస్తులు, భూములు వంటి వాటిని సమాచార హక్కు చట్టం పరిధిలోకి తీసుకురావాలని, దేవాలయాల ఆస్తులు, ఆదాయ వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, డిమాండ్ తో హిందూ ధార్మిక పరిషత్ పనిచేస్తుందని తెలిపారు. ఈ డిమాండ్ల సాధనకై ఏర్పాటు చేస్తున్న రౌండ్ టేబుల్ సమావేశం జనవరి 9వ తేదీన ఉదయం 10 గంటలకు దస్పల్లా హోటల్ వేదిక హాల్లో ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి పైడా విద్యా సంస్థల చైర్మన్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహిస్తారని శివాజీ తెలిపారు. పండమందికి పైగా హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు ఈ రౌండ్ టేబుల్ లో పాల్గొంటారని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ పట్ల ఆసక్తి ఉన్నవారు. ఈ రౌండ్ టేబుల్ కి హాజరు కావచ్చు అని తెలియజేశారు.

పార్వతీపురంలో వైసిపి పార్టీ లో చేరిన టీడిపి నాయకులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వైసీపీ పార్టీలో 15 వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు నడుకురు ఎల్లయ్య, నడుకూరి దుర్గారావు, నడుకూరు నాగు, యడ్ల సుధాకర్ వారి కుటుంబ సభ్యులకు పార్టి కండువా వేసి ఆహ్వానించిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సాదర స్వాగతం పలుకుతూ అందరం కూడా ఒక కుటుంబంగా పార్టీలో పనిచేసి వచ్చే ఎన్నికలలో గౌ, సీఎం వైయస్ జగన్ ను మళ్లీ సీఎం గా చేసుకుని మన ప్రాంతాని మరింత అభివృద్ధి చేసుకుందాము అని పార్టీలో ప్రతీ ఒక్కరికీ సముచిత గౌరవం తప్పక లభిస్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వెంట ఉన్నారు.

అవంతి కళాశాలలో ప్రతిభకు పట్టాభిషేకం

తగరపువలస, (విశాఖ సమాచారమ్): 800 మంది గ్రాడ్యుయేట్లకు పట్టాలు, ప్రశంసా పత్రములు అందచేసిన అవంతి విద్యా సంస్థల చైర్మన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) , తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో జరిగిన అవంతియన్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు అవంతి గ్రూప్ అఫ్ కాలేజెస్ అయినటువంటి (తగరపువలస, నర్సీపట్నం, భోగాపురం, గరివిడి) ఇంజనీరింగ్, మానేజ్మెంట్ మరియు ఫార్మసీ విభాగములలో పట్టభద్రులైన విద్యార్థిని, విద్యార్థులు హాజరైనారు. అవంతి విద్య సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మల్యే శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన అవంతి కాలేజిలో చదివి దేశ, విదేశాలలో ఉన్నత పదవులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నా యొక్క అభినందనలు అలాగే మీ యొక్క సహాయ, సహకారములను మీ తొటి విద్యార్థులకు అందించి వారికి కూడా మంచి అవకాశములను కల్పించాలని హితువు పలికారు. మీరు మంచి ఉద్యోగములు సాధించి మీ తల్లిదండ్రులకు చేయూతనివ్వాలని కోరారు. మీరు ఎచ్చుదైనా, ఎక్కడైనా దేశం గురుంచి గాని, మీ తల్లిదండ్రులు గురుంచి గాని తక్కువచేసి మాట్లాడకూడదని ఉపదేశించారు. స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం లను ఆదర్శంగా తీసుకొని మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా. ఏ. రవిశంకర్ , కమీషనర్ అఫ్ పోలీస్, విశాఖపట్నం, మాట్లాడుతూ మీ యువత ఎంతో కష్టపడి ఉద్యోగ సంపాదించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మంచి లక్ష్యాలను కలిగి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేసారు. అలాగే రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువుగా మీ వయస్సులో ఉన్న వాళ్లే గురవుతున్నారు. కొద్దిగా జాగ్రత్త పాటించి మీ తల్లిదండ్రులకు బాధను కలిగించవద్దని హితువు పలికారు. మరో అతిధిగా డా. అబ్రహాం వరుగీసే, డైరెక్టర్, ఎన్.ఎన్.టి.ఎల్. విశాఖపట్నం మాట్లాడుతూ సాంప్రదాయిక రంగము ఎంతగానో అభివృద్ధి చెందింది. మీ యువతకు ఈ రంగములో చాలా అవకాశములు ఉన్నాయి వాటిని అందిపుచ్చుకోవాలని కోరారు. మరో ముఖ్య అతిధిగా కె. రామమోహన్ రావు, వైస్ చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ మాట్లాడుతూ లక్ష్యముతో యువత ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని అన్నారు. ప్రతి విద్యార్థి తనలో ఉన్న నైపుణ్యతను మెరుగుపర్చుకోవాలి. మారుతున్న కాలాను గుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానముపై పరిశోధనలు చేయాల్సిన దిశగా యువతీ, యువకులు ముందడగు వేయాలన్నారు. ఈ కార్యక్రమములో టి. సురేష్ కుమార్, హెడ్-టేలెంట్ అక్విజిషన్, జంతో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం మాట్లాడుతూ విద్యార్థులకు తమలో దాగి ఉన్న నిపుణ్య ఆలోచనలతో అవకాశములను అందిపుచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఎ. కృష్ణప్ప, యూనిట్ మేనేజర్, బి.ఏ.ఎచ్.ఆర్. ఇన్సూరెన్స్, విశాఖపట్నం మీరు మంచి ఉద్యోగములు సాధించి మీ తల్లిదండ్రులు గర్వపడేలా మీ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. అవంతి గ్రూప్ అఫ్ కాలేజిల నుండి పట్టభద్రులైన ఇంజనీరింగ్, మానేజ్మెంట్ మరియు ఫార్మసీ విభాగాలలో 800 మందికి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు, ప్రశంసా పత్రములు అలాగే 750 మందికి ఉద్యగనియామక పత్రములు (ఆఫర్ లెటర్స్) ప్రధానం చేసారు. అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బంగారు, రజత పతకాలు బహుకరించారు. ఈ కార్యక్రమములో అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎమ్. ప్రియాంక , వైస్ చైర్మన్ శివ నందీశ్ , మేనేజింగ్ డైరెక్టర్ ఐ. శ్రావణ్ కుమార్ గారు, ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ , అవంతి, నర్సీపట్నం ప్రిన్సిపాల్ డా. సి.పి.వి.ఎన్.జె. మోహన్ రావు , అవంతి రీసెర్చ్ ప్రిన్సిపాల్ గోవింద రావు , అవంతి గరివిడి ప్రిన్సిపాల్ జానువా జయప్రసాద్ , ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్.బి.బి. రాజు , డైరెక్టర్ రాఘవ రావు , అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్యాపకులు, బోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

డైట్‌లో క్లౌడ్ ఫౌండేషన్, క్లౌడ్ ఆపరేషన్ కోర్స్ పై వర్క్ షాప్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "అమెజాన్" వెబ్ సర్వీసెస్ నిర్వహించిన వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. వారం రోజుల పాటు సి.ఎస్.ఎం విద్యార్థులకు జరిగిన ఈ వర్కుషాపులో క్లౌడ్ ఫౌండేషన్ మరియు క్లౌడ్ ఆపరేషన్ కోర్సుపై అవగాహన పెంచుకున్నారని సి.ఎస్.ఎం విభాగాధిపతి అడపా. వెంకటేశ్వరావు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ ఈ సర్టిఫికేషన్ కోర్స్ వారి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రిసెర్చ్ పర్సన్ "అమెజాన్" వెబ్ సర్వీసెస్ లోని లోడ్ బ్యాలెన్సింగ్, వెబ్సైటు హోస్టింగ్ , క్రియేషన్ అన్ డేటాబేస్ వంటి వివిధ సాంకేతికతని నేర్చుచామని పేర్కొన్నారు. ఈ నైపుణ్యంతో అమెజాన్ వెబ్ సర్వీసెస్ లోని ఇతర కోర్సులను పూర్తి చేయగలరని వారు తెలిపారు. ఈ వర్కుషాప్ ద్వారా మాలోని నైపుణ్యాలను పెంచుకున్నామని లాంచింగ్ సర్వర్ , ఏ.ఐ.ని సర్వీసెస్ నేర్చుకున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ వర్కుషాప్ లో పాల్గొనడానికి అవకాశం ఇచ్చిన , ప్రిన్సిపాల్, చైర్మన్ లకు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. దాడి ఇన్స్టిట్యూట్ చైర్మన్ దాడి రత్నాకర్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఆంధ్రా విశ్వవిద్యాలయం లో తొలి దళిత మహిళా వీసీ సమతకు తీవ్ర అవమానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒకపక్క నా ఎస్సీలు నా బీసీలు నా ఎస్టీలు అని వారికి పెద్ద పీట వేస్తూనే మరో పక్క ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తొలి దళిత మహిళ వీసి అచార్య సమతకు తీరని అవమానం, అపచారం జరుగుతోంది. నవంబర్ 24 వ తేదీన సమత ఇన్చార్జి వీ సీ గా ప్రసాద్ రెడ్డి స్థానం లో నియమితులయ్యారు. అయితే అప్పటి నుంచి రిజిస్ట్రార్ ఎం జేమ్స్ స్టీఫెన్ నేతృత్వం లోని ప్రసాద్ రెడ్డి వర్గం అమెను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లా ఇన్చార్జి గా పనిచేసిన విజయ సాయి రెడ్డికి కుడి భుజంగా వ్యవహరించిన అప్పటి వీ సీ ప్రసాద్ రెడ్డి పార్టి నేతలా వ్యవహరించారు. విశ్వ విద్యాలయం ను ఆయన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుగా మార్చారు. విజయ్ సాయి రెడ్డి మద్దతుతో ఆయన నిబంధనలకు విరుద్ధంగా , నియం తలా చెలరేగిపోయారు. విశ్వవిద్యాలయానికి వచ్చి తనకి పాదాభివందనం చేసిన వాళ్ళకే ప్రభు త్వంలో నామినేటెడ్ పదవులు వచ్చేలా చక్రం తిప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థలలో పని చేస్తున్న వారిని విశ్వవిద్యాలయం కీలక పదవులలో నియమిం చారు. ఆ విధంగా నే విశ్వవిద్యాలయంతో సంబం ధం లేని స్టీఫెన్ను తీసుకువచ్చి నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రర్ గా నియమింప చేశారు.

ఇన్చార్జి వీసీగా సమత నియామకం జరిగినప్పటి నుంచి మాజీ విసి ప్రసాద్ రెడ్డి అండదండలతో రిజిస్ట్రార్ స్టీఫెన్ ఆమెను పట్టించుకోవడం మానేశారు. వీ సీ గా తిరిగి ప్రసాద్ రెడ్డి వస్తారని ప్రచారం చేస్తూ వీ సీ ని గుర్తించలేదు. రిజిస్ట్రర్ వీ సీ చాంబర్ కి వెళ్లకపోగా, వీ సీ చాంబర్ కి వెళ్లే వారిని పై నిఘా పెట్టి వేధించడం ప్రారంభించారు. తాజాగా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్‌కు వీసీని ఆహ్వానించలేదు. తానే వీ సీ ని కాదని కార్యక్రమం చేసేశారు. వీ సీ కి తెలియకుండా కమిటీలు వేసి హడా వుడిగా ఫెస్టివల్ ప్రారంభించారు. 23 విద్యాల యాలకు చెందిన 800 మంది ఈ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు. ఇందులో వీసీ పాల్గొనలేదు. ఇందుకు కారణం ఆమెకు సమాచారం లేకపోవటమే. అంధ్ర ఆ విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ భారీ కార్యక్రమానికి విద్యాలయం వీ సీ ని పక్కన పెట్టడం ద్వారా ప్రసాద్ రెడ్డి నేతృత్వంలోని రిజిస్ట్రార్ స్టీఫెన్ బృందం పెద్ద తప్పే చేసింది. వీ సీ దళిత మహిళకు కావడం వల్లే ఇలా చేశారనే భావం కలుగుతుంది. ముఖ్యమంత్రి దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే ఆ పార్టి పేరు తో రాజకీయాలు చేసే ప్రసాద్ రెడ్డి బృందం దళితులకు అవమానించడం ద్వారా నేరానికి పాల్పడ్డారు.

పార్టీ నుంచి బయటకు వెళ్లిన ఎం ఎల్ సీ వంశీ కృష్ణ యాదవ్, సీనియర్ నేత సుధాకర్ తదితరులు వీ సీ ప్రసాద్ రెడ్డి కారణం గానే పార్టీ ని వీడి నట్లు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. దీన్ని బట్టి అర్థమౌతుంది ప్రసాద రెడ్డి, స్టీఫెన్ బ్యాచ్ ఎంత నీచ రాజకీయాలు చేస్తుందో అన్నది.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కి, సాటి దళిత హోం మంత్రి తానేటి వనిత కు చట్టాల పట్ల, దళితుల పట్ల ఏ మాత్రం గౌరవం వున్నా వెంటనే ప్రసాద్ రెడ్డి, స్టీఫెన్ లపై ఎస్ సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. వెంటనే వారిని విశ్వవిద్యా లయం నుంచి భర్తరఫ్ చేయాలి. ఇన్చార్జి వీ సీ సమత ను పూర్తిస్థాయి వీ సీ గా నియ మించి స్వతంత్రంగా పని చేసే అవకాశం కల్పిం చాలి అని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమం లో ప్రాంతీయ సమన్వయ కర్త త్రివేణి, పోతు వెంకట ప్రసాద్, తెలుగు లక్ష్మి పాల్గొన్నారు.

తగరపువలస మైదానంలో ఎంపికైన క్రికెట్ జట్టు

తగరపువలస, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించిన "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈరోజు భీమిలి జోన్ జీవీఎంసీ 23 వార్డ్ బొగ్గు రోడ్డు-2 సచివాలయం పరిధిలో ఉన్న చిల్లపేట,జిరుపేట, చిట్టివలస,సుఖీభవ కాలనీ క్రికెట్ టీమ్ జట్లకు,గౌరవ మాజీ మంత్రివర్యులు మరియు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈరోజు చిట్టివలస బంతాట మైదానంలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రికెట్ జట్టు ఎంపికైన సందర్భంగా వారికి క్రికెట్ కిట్టు పంపిణీ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 23 వార్ అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి , జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పందిరి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి, జిరు వేణుగోపాల్ రెడ్డి, మునకాల ఆదినారాయణ రెడ్డి, దల్లి అప్పల రెడ్డి, పూర్తి దుర్గారెడ్డి, సచివాలయం అడ్మిన్ కిషోర్ , సెక్రెటరీ శివ , గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిరాన్ని సందర్శించే భక్తులు పాటించాల్సిన నియమ నిబంధనలు

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామాలయం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రామ మందిరం ప్రారంభోత్సవానికి ఎంతో సమయం లేదు. జనవరి 22వ తేదీన ఈ ఆలయాన్ని ప్రారంభించాల్సి ఉంది. మూడు రోజుల పాటు పండగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం.

ప్రారంభోత్సవ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో నిర్మాణ పనులు వేగం పుంజుకొన్నాయి. మూడు షిఫ్టుల్లో పనులు కొనసాగుతున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా 4,000 వేలమంది ప్రముఖులు హాజరు కానున్నారు. అయోధ్య జిల్లా అధికార యంత్రాంగం దీనిపై రోజూ సమీక్ష సమావేశాలను నిర్వహిస్తోంది.

ఈ నెల 15వ తేదీ నాడే రాములోరి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఆరంభమౌతాయి. ప్రపంచంలోనే అతి పెద్ద ఉత్సవంగా దీన్ని నిర్వహించడానికి శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఆహ్వాన పత్రికలనూ పంపించింది. అయోధ్యలో ప్రతి ఇంటికీ రామాలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలు అందాయి.

రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ జరుపుకొనే రామ్ లల్లా విగ్రహాల నిర్మాణం సైతం పూర్తయింది. శ్రీ ఆంజనేయ, లక్ష్మణ సమేత సీతారామచంద్రులవారి విగ్రహాలు అవి. మైసూరుకు చెందిన ప్రఖ్యాత శిల్పి అరుణ్ యోగిరాజ్ వాటిని నిర్మించారు. అరుణ్ యోగిరాజ్ రూపొందించిన విగ్రహాలను రామమందిరంలో ప్రతిష్ఠించాలని తీర్థక్షేత్ర ట్రస్ట్..నిర్ణయించింది.

రామ మందిరాన్ని సందర్శించాలనుకునే భక్తులు పాటించాల్సిన నియమ నిబంధనలు విడుదల అయ్యాయి. రామ మందిరంలోనికి ప్రవేశించేటప్పుడు భక్తులు తప్పనిసరిగా డ్రెస్ కోడ్‌ను పాటించాల్సి ఉంటుంది. ఆలయంలోనికి ప్రవేశించే సమయంలో భక్తులు సంప్రదాయ బద్ధమైన దుస్తులను ధరించాలి.

పురుషులు ధోతీ, గంచా, కుర్తా-పైజామాను ధరించాల్సి ఉంటుంది. మహిళలు- చీరె లేదా సల్వార్ సూట్స్/పంజాబీ డ్రెస్ ధరించవచ్చు. జీన్స్ ప్యాంట్స్/షర్ట్, టాప్స్, పాన్ట్స్ లేదా పాశ్చాత్య శైలిని అనుకరించేలా ఉండే దుస్తులను ధరించి రామమందిరాన్ని సందర్శించే వెసులుబాటు లేదు.

భక్తులు తమ వెంట మొబైల్ ఫోన్లను తీసుకుని వెళ్లడాన్ని నిషేధించారు. పర్సులు, హ్యాండ్ బ్యాగులు, వాలెట్స్, ఇయర్ ఫోన్లు, హెడ్ ఫోన్లు, రిమోట్‌తో కూడిన కీ- చైన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను ఆలయంలోనికి తీసుకెళ్లకూడదు. గొడుగులు, బ్లాంకెట్లు, గురు పాదుకలను తీసుకెళ్లడంపైనా నిషేధం ఉంది.

ఈ మార్గదర్శకాలన్నీ కూడా ప్రస్తుతానికి రామమందిరం ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం వరకే పరిమితం చేశారు. ముప్పుండు దీన్ని కొనసాగిస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ప్రారంభోత్సవం రోజున ఆహ్వానితులకు మాత్రమే అనుమతి ఉంది. సాధారణ భక్తులు ప్రారంభోత్సవం నాడు రామమందిరాన్ని నేరుగా సందర్శించలేరు.

22వ వార్డులో, 21 కొత్త ఫించన్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 22వ వార్డులో శనివారం నిర్వహించిన ఫించన్ పంపిణీ వైస్సార్ పించన్ కానుక పథకం లో కొత్తగా మంజూరైన 21 మంది లబ్ధిదారులకు వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో అర్హులైన వారందరికీ ఫించన్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. మానసిక వికలాంగ, వృద్ధ, వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా 21 పింఛన్లు మంజూరయ్యాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులు శశి కళ, మాదీనా, జయ రత్నం, సత్య, రూప్సీ, విజయలక్ష్మి, అడ్మిన్ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సాదర స్వాగతం
ఫ్రెండ్స్ కామెడీ క్లబ్
విశాఖపట్నం మరియు హైదరాబాద్
12వ వార్షికోత్సవ ఆహ్వానము
ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించు వినోదాల విందులో భాగంగా
"నవ్వుకుందాం రండి" (అవధాన రూపకం)
184వ ప్రదర్శన (పేరడి అవధానం)
పాల్గొనువారు:
జె.ఎల్. నరసింహం, (వాస్యావధాని), కె.ఎల్. కామేశ్వరరావు, (సమస్యల కర్త)
బి. మోహన్ కృష్ణ, (అప్రస్తుతం), ఎమ్.వి. సుబ్రహ్మణ్యం, (నిర్వాహన)
పృచ్ఛకులు : నందూరి రామకృష్ణ, డా॥ రజని, డేవిడ్‌రాజు,
జబర్దస్త్ ప్రకాష్, శివజ్యోతి, తులసి గణేష్, బవ్వా.ఎల్ లక్ష్మి
ముఖ్య అతిథులు :
శ్రీ దాడి సత్యనారాయణ గారు, ఎ.పి మా అధ్యక్షులు
శ్రీ తిలక్ పట్నాయక్, బ్యాక్ కవర్‌ప్లాంట్, ఎన్‌లిచ్ (ప్రెసిడెంట్)
శ్రీ బి. మల్లాద్రి, టైర్డ్ జి.ఎమ్, స్టీల్ ప్లాంట్,
డా॥ పురుషోత్తమ్, ఎలక్ట్రో హోమియోపతి,
శ్రీ బాదంధీర్ సాయి, రంగసాయి గ్రంథాలయం
వేదిక :
పౌర గ్రంథాలయం, ద్వారకానగర్, విశాఖపట్నం.
తేది : 07-01-2024, సమయం : సా॥ 6.30 ని॥ల నుండి 9.00 గం॥ల వరకు
అందరూ ఆహ్వానితులే
ఇట్లు
ఎమ్.వి. సుబ్రహ్మణ్యం,
వ్యవస్థాపక అధ్యక్షులు, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్.
ఫోన్: 9177363068, 9440115268

వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు అండగా నిలబడాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేసింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అయితే గత ఎన్నికలలో 600 హామీలు ఇచ్చి కనీసం ఒక్క హామీని కూడా నెరవేర్చని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, పిరిడ్డరని బేరీజు వేసుకొని రానున్న ఎన్నికల్లో ఓటర్లు నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ పెన్షన్ భాగంగా అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో లబ్ధిదారులకు 3000 రూపాయలు చొప్పున పెంచిన అందించే కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నగరంలో ప్రతినెల పింఛన్ల కోసం మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలియజేశారు. 2019లో రాష్ట్రంలో 36 లక్షల మంది పెన్షన్ దారులు ఉంటే, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ సంఖ్య 66 లక్షలకు చేరుకుందని, అంటే చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఎంత మందికి పెన్షన్లు అందలేదో అర్థం చేసుకోవచ్చని అమర్నాథ్ అన్నారు. కష్టం వస్తే నిలబడే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు అండగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎంపీ భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ, వృద్ధులు వికలాంగులు, పేదల ఆర్థిక ఇబ్బందులు పడకూడదని జగన్మోహన్ రెడ్డి క్రమం తప్పకుండా పింఛను మంజూరు చేస్తున్నారు అని చెప్పారు. ప్రజల మనసులు తెలుసుకున్న మానవీయ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మరి ఏ ఇతర రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకరామరాజు మాట్లాడుతూ అమర్నాథ్ అనకాపల్లికి ఎమ్మెల్యేగా వచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర నర్వతో ముఖ అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్య మంత్రిగా చేసుకోవాలని, వచ్చే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందపాటి సునీత తదితరులు ప్రసంగించారు.

వయో వృద్ధుకు అన్ని రైళ్లలలో రాయితీలను పునరుద్ధరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీసెస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడుబల్లా నాగభూషణము అధ్యర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ముఖ ద్వారం వద్ద సంస్థ సభ్యులు, వ్లకార్యలు చేతపట్టుకొని సీనియర్ సిటిజన్స్ కు రైళ్లలో రాయితీలు పునరుద్ధరించాలని నినాదాలు చేశారు

అనంతరం రైల్వే స్టేషన్ ప్రధాన కార్యాలయం లో రైల్వే స్టేషన్ మేనేజర్ చౌహాన్‌కి బల్లాశు సమస్యలను వివరిస్తూ ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి అని స్టేషన్ మేనేజర్ కి తమ సంస్థ సభ్యులు,సీనియర్ సిటిజన్స్, ప్రయాణీకులతో కలసి వినతి పత్రం అంద జేసారు.ఈ సందర్భంగా బల్లా నాగభూషణం మాట్లాడుతూ భారత రైల్వేలో రైళ్లలో ప్రయాణించే వయో వృద్ధుల రాజ్యాంగ హక్కు చట్టం ప్రకారం వారికి అన్ని రైళ్లలో రైలు టికెట్ లలో రాయితీ వర్తించచేయవలసి ఉన్నదని అయితే కరోనా కారణంగా అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ రైలు టికెట్లో వయో వృద్ధులకు రైలుటికెట్ లలో రాయితీలను పునరిద్ధరించక పోవటం అత్యంత విచారకరమని దీనివలన ఎంతో మంది నిరుపేద వృద్ధులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంపై భారత ప్రధానమంత్రి,కేంద్ర రైల్వే శాఖామంత్రి, రైల్వే శాఖ ఉన్నతాధి కారులు తక్షణమే స్పందించి మరల వృద్ధులకు వర్తించే ఈహక్కులను గుర్తించి గౌరవించి రైల్ టికెట్ లలో ఈ రాయితీలను వర్తింప జేయాలని విజ్ఞప్తి చేసారు.

ఈ విషయంపై రైల్వే స్టేషన్ మేనేజర్ చౌహాన్ తమ రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని నాగభూషణం తెలియ చేసారు.

ఈ కార్యక్రమం లో సంస్థ, ఉపాధ్యక్షులు విన్నకోట నీలేశ్ గుప్తా, కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వర రావు, పట్నాల కృష్ణ మోహన్,కొత్తూర్రి రామారావు, బొడ్డ సోమరాజు,బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు నేలపూడి బాల రాజు,సీనియర్ సిటిజన్స్ కె.నారాయణరావు, వై..అదినారాయణ మరియు రైల్వే ప్రయాణీకులు పాల్గొన్నారు.

పేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పురపాలక సంఘంలో ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందచేసిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం పురపాలక సంఘం 17, 18 వార్డులకు చెందిన హౌసింగ్ లబ్ధిదారులకు బెలగాలో గల సచివాలయంలో ఇళ్ళ పట్టాలను ఎమ్మెల్యే చేతులు మీదుగా శనివారం పంపిణీ చేయడం జరిగినది. గతంలో నర్సిపురం జగనన్న లేఔట్లో స్థలాలు వచ్చిన వారికి ఆ లేఅవుట్ రద్దు కావడంతో అక్కడి వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెంకంపేట ప్రాంతంలో గల జగనన్న లేఅవుట్ లో ఇళ్ళ స్థలాలను గతంలో మంజూరు చేయడం జరిగింది. నాడు అక్కడ ఇళ్ళ స్థలాలు పొందిన లబ్ధిదారులు అందరికీ ఎమ్మెల్యే పట్టాలు చేయించి వార్డుల వారీగా వారిని గుర్తించి నేరుగా వారి వద్దకే వెళ్లి ఇళ్ళ పట్టాలను ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు సమక్షంలో అందజేయడం జరుగుతుంది. ఈ వ్యవహారంలో ఏటువంటి వివక్షతకు, అవినీతికి తావు లేకుండా ఎమ్మెల్యే గారే నేరుగా లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు అందచేసి వారి జీవితాశయం నెరవేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు మాట్లాడిన ఎమ్మెల్యే మీరు అందరూ కూడా వైయస్ జగన్ ని గుర్తుపెట్టుకోని ఆయను మళ్లీ వచ్చే ఎన్నికలలో ఆశీర్వదించి సీఎం గా గెలిపించుకోవాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బి గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, సచివాలయం కన్వీనర్లు గోళ్ళు పద్మజ, ఏం తవిటి నాయుడు, కౌన్సిలర్ అర్ చిన్నం నాయుడు, గృహసాంధులు, కార్యకర్తలు, వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సమస్యలను పరిష్కరించవలసిందే

అంగన్వాడి సిబ్బంది నిర్వహించిన సమ్మెకు మద్దతు తెలిపిన జీసీవై పార్టీ రాష్ట్ర నాయకులు నమ్మి అప్పలరాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం భారతీయ చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నమ్మి అప్పలరాజు విశాఖ జిల్లా పార్టీ నాయకులు అల్లు రమణ విశాఖ జిల్లా పార్టీ మహిళా నాయకురాలు జే అనుపమ యాదవ్ తదితరులు, అనకాపల్లి పట్టణం నెహ్రూ చౌక్ జంక్షన్ లో అంగన్వాడి సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా బీసీవై పార్టీ నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది సుమారు 25 సంవత్సరాల క్రితం నెలకి 250 రూపాయలు చొప్పున వేతనంతో ప్రారంభించిన నేటికీ 11 వేల వేతనం మాత్రమే ఇస్తున్నారని వారికి కష్టానికి తగ్గ ప్రతిఫలం లేదని సమాన పనికి సమాన వేతనం లేదని అప్పలరాజు ఆవేదన భక్తిపరచారు గత 25 రోజులుగా దీక్ష చేస్తున్న అంగన్వాడి సమస్యను పరిష్కరించడం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అప్పలరాజు మండిపడ్డారు వెంటనే అంగన్వాడి సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బీసీవై పార్టీ తరపున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676